TS-11-0036701

# నేటి వర్ష
జాతీయ తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 15 గురువారం, జనవరి 15, 2026 , పేజీలు - 12 వెల : 2/-




**మంచిమాట**

విజయం అంటే- తినడానికి తిండిలేని స్థాయి నుంచి తినడానికి సమయంలేని స్థాయికి వెళ్లడం కాదు, మనం మనశ్శాంతిగా తింటూ మన పక్కన మరికొందరికి మనస్ఫూర్తిగా పెట్టే స్థాయికి వెళ్లడం.



## భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు

భోగి - వేడి, సంక్రాంతి - వెలుగు, కనుమ - సంప్రదాయం, మీకు మీ కుటుంబ సభ్యులకు భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు... ఈ పండుగ మీ ఇంట వెలుగులు నింపాలని కోరుకుంటు... **పాఠకులకు గమనిక :-** సంక్రాంతి పండుగ సందర్భంగా ఈరోజు మా కార్యాలయానికి సెలవు.. కనుక రేపు అనగా శుక్రవారం పత్రిక వెలుబడవు. తిరిగి పునః ప్రారంభం శనివారం...

**ఎడిటర్ :**

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

- స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,14 :** పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. ఆయనే స్వయ ంగా పొంగల్ వండారు. ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు,

మిగతా2లో...

# మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

- ఇప్పుడే అభివృద్ధి దిశగా సాగుతున్నాయి
- జిల్లా పర్యటనలో పలు కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం



**మహబూబ్‌నగర్,జనవరి 14 :** మహబూబ్ నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని

మిగతా2లో...



## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన


- సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు

**ఖమ్మం,జనవరి 14 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్,

మిగతా2లో...

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- 29మంది మావోల లొంగుబాటు



**రాయపూర్,4 :** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్‌ఎస్) నేత పొడియం బుద్రాతో పాటు డీఏకేఎమ్‌ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుద్రాపై రూ.2 లక్షల

మిగతా2లో...



## మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

- అందుకే చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్
- విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా..?
- రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ బుక్ చేసుకుని పరారీ
- అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..వివరాలు త్వరలో వెల్లడిస్తాం
- మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,జనవరి 14 :** ఒక మహిళా ఐఏఎస్ అధికా రిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహా రంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు.

మిగతా2లో...

## ఇరాన్‌ను తక్షణమే వీడండి

- భారతీయులకు విదేశాంగశాఖ హెచ్చరిక



**న్యూఢిల్లీ,జనవరి 14 :** ఇరాన్‌లో కొనసాగు తున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు, విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5న

మిగతా2లో...

## జర్నలిస్టుల అరెస్టు దారుణం

- విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు
- రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో..?
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 14 :** తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని.. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా2లో...



## అర్థరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

**రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన**

**అరెస్టులను ఖండించిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,జనవరి 14 :** సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రా ంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు. జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

- ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు
- భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు
- ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు
- ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి



వివరాలు 2లో

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయి స్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్బా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గినట్లైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీన పడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

**విజయవాడ,జనవరి 14:**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

## ప్రయత్నాలు విఫలం అయినా..ప్రార్థనలు విఫలం కావు

**ఎక్స్‌లో డికె శివకుమార్ ఆసక్తికర పోస్ట్**

**కన్నడ రాజకీయాల్లో మరోమారు ఆసక్తికర చర్చ**



**బెంగళూరు,జనవరి 14 :** కర్ణాటకలో నాయకత్వ మార్పు జరుగనుందంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. 'ప్రయత్నాలు విఫలమైనప్పటికీ ప్రార్థనలు విఫలం కావు' అంటూ ఆయన చేసిన పోస్ట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని మైసూరులో మంగళవారంనాడు డీకే కలిశారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన తాజా పోస్ట్ ఆసక్తిని రేపుతోంది. శివకుమార్ పోస్ట్ కీలకమైన రాజకీయ సంకేతంగా రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడు తున్నారు. ముఖ్యమంత్రి కావాలనే తన ఆకాంక్షను డీకే శివకుమార్ చాలాకాలం క్రితమే వ్యక్తం చేశారు. అయితే దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని సిద్ధరామయ్య చెబుతూ వస్తున్నారు.తమిళనాడు నుంచి రాహుల్ తిరిగి వస్తూ మైసూరు విమానాశ్రయంలో దిగినప్పుడు డీకే శివకుమార్, సిద్ధరామయ్యతో ఆయన వేర్వేరుగా కొద్దిసేపు ముచ్చటించారు. రాహుల్ తమిళనాడులోని నీలగిరి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఢిల్లీకి వెళ్తూ మైసూరులో ఆగారు. అయితే ముగ్గురు నేతలు మధ్య ఎలాంటి సంభాషణలు జరిగాయనేది మాత్రం బయటకు రాలేదు. గత నెలలో రాహుల్‌ను కలిసేందుకు శివకుమార్ ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. శివకుమార్ బుధవారంనాడు షేర్ చేసిన పోస్ట్ వెనుక ఉద్దేశం ఏమిటనేది ఆసక్తిక రంగా మారింది. డీకేను కొద్ది కాలం ఆగాల్సిందిగా రాహుల్ గాంధీ చెప్పి ఉండవచ్చని, దీనిపై సమగ్రంగా చర్చించేందుకు త్వరలోనే ఇద్దరినీ ఢిల్లీకి పిలుస్తానని రాహుల్ సూచించి ఉండవచ్చని చెబుతున్నారు. అయితే రాహుల్‌తో సంభాషణల్లో ఎలాంటి రాజకీయ ప్రస్తావన చోటు చేసుకోలేదని సిద్ధరామయ్య తెలిపారు. పార్టీలో ఎలాంటి అసమ్మతి లేదని, ఊహాగానాలన్నీ మీడియా సృష్టేనని అన్నారు. 2023 మేలో ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం పోస్టు విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య గట్టిపోటీ తలెత్తింది. అయితే అధిష్ఠానం డీకేకు నచ్చచెప్పి ఆయనను ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అయితే రొటేషనల్ పద్ధతిలో సీఎం పదవిని పంచుకునేందుకు ఒక రాజీ ఫార్ములా అప్పట్లో కుదిరిందనే ప్రచారం జరుగుతోంది. ఆ ప్రకారం సిద్ధూ రెండున్నరేళ్ల పాలన అనంతరం డీకే ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ ఒప్పందం జరిగినట్టు పార్టీ అధికారికంగా ఇంతవరకు

## మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ..

**- ఈడీకి వ్యతిరేక పిటిషన్ కొట్టివేత**



**పశ్చిమ బెంగాల్,జనవరి 14 :** పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీకి, సీఎం మమతా బెనర్జీ (టీఎంసీ)కి మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఐ-ప్యాక్ సంస్థపై ఈడీ జరిపిన దాడుల్ని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారు. ఐ ప్యాక్ కార్యాలయానికి వెళ్లి మరీ.. కొన్ని డాక్యుమెంట్లను తనతో తీసుకెళ్లారు. దీంతో మమత చర్యకు వ్యతిరే కంగా ఈడీ.. కోల్ కతా హైకోర్టును ఆశ్రయించింది.మమత బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లి, నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది. అయితే, ఈడీ ఆరోపణలను ఖండిస్తూ మమతా బెనర్జీకి చెందిన టీఎంసీ, ఐ-ప్యాక్ సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి. తమ డాక్యుమెంట్లను ఈడీ అక్రమంగా తీసుకెళ్లిందని, తమ పార్టీకి సంబంధించిన అంతర్గత వివరాల్ని సేకరించాలనుకుందని టీఎంసీ ఆరోపించింది. తమ ప్రైవసీకి భంగం కలిగించాలని ఈడీ ప్రయత్నించిందని కోర్టుకు తెలిపింది. తమ వద్ద సేకరించిన డాటాను భద్రంగా ఉంచేలా ఆదేశించాలని కోరింది. తమ పార్టీ వివరాల్ని, ప్రణా ళికల్ని బయటపెట్టాలని చూడటం సరికాదని తెలిపింది. అయితే, ఈ ఆరోపణల్ని ఈడీ కొట్టిపారేసింది.తాము ఎలాంటి డాక్యుమెంట్లు తీసుకెళ్లలేదని కోర్టుకు తెలిపింది. తమ చర్యల వల్ల టీఎంసీకి ఎలాంటి నష్టం లేదని కోర్టుకు తెలిపింది. ఇరువురి వాదనలు విన్న జస్టిస్ సువ్ర ఘోష్.. ప్రాథమిక సాక్ష్యాల ఆధారంగా టీఎంసీ పిటిషన్లను కొట్టివేశారు. సుప్రీం కోర్టులో తేల్చుకోవాలని సూచించారు.

## మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

(మొదటి పేజీ తరువాయి)

విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్‌ఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు.20 రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు, త్వరలో జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చేవారని.. కానీ రేవంత్ రెడ్డి ఎల్లవేళలా ప్రజల్లోనే ఉంటారని మంత్రి పేర్కొన్నారు.

## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

## ఎన్టీవీ జర్నలిస్టు అరెస్టు తొందరపాటు చర్య

**- కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి**



**హైదరాబాద్,జనవరి 14 :** ఎన్టీవీలో వచ్చిన ఓ కథనంపై రేవంత్ సర్కార్ ఓవర్ రియాక్షన్ చేస్తోంది. జర్నలిస్టులపై రేవంత్ సర్కార్ ప్రతాపంపై పౌరసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తాజాగా ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఖండించారు. అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్ట్ చేయడం మంచిది కాదని హితవు పలికారు. నోటీసులు ఇచ్చి వ్యక్తిగతంగా వివరణ తీసుకుంటే బాగుండేదన్నారు. జర్నలిస్టుల అరెస్టులతో రాష్ట్రంలో యుద్ధ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. తెలంగాణ పోలీసుల చర్యలను ఖండిస్తున్నా.. తలుపులు బద్దలుగొట్టి దౌర్జన్యంగా బద్దలుగొట్టి ఇంట్లోకి వచ్చారు. పండగకు భార్యతో వెళ్తుండగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్‌ను లాక్కెళ్లడం సరికాదు. ప్రొసీజర్, నోటీసులు లేకుండానే పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

## మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

## ఇరాన్‌ను తక్షణమే వీడండి

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు.ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి ? ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

## జర్నలిస్టుల అరెస్టు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని నిలదీశారు.అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

## శబరిమలలో మకర జ్యోతిని దర్శించుకున్న అయ్యప్ప భక్తులు



**శబరిమల,జనవరి 14 :**శబరిమలకు వెళ్లిన అయ్యప్ప భక్తులకు మకర జ్యోతి దర్శన మిచ్చింది. పోన్నాంబలమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. ఈ సందర్భంగా హరిహ రక్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయానికి ఈశాన్య దిశలో పర్వతశ్రేణుల నుంచి తళుక్కున మెరిసిన మకర జ్యోతిని దర్శించుకున్నారు.జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహర సుతుడైన అయ్యప్పను స్మరిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. మూలమూర్తికి హారతినిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు శబరిమలకు భారీగా తరలివచ్చారు.

## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

## మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

(మొదటి పేజీ తరువాయి)

మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలన్నారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పిలిస్తే.. విచారణకు రావాలి కదా అంటూ.. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారని అన్నారు.అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్చాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సజ్జన్నార్ అన్నారు. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని నిలదీసారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి. సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోందని సీపీ తెలిపారు.

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

**● పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు ● బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,జనవరి 14 :**ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా- డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఐఏఎస్, మంత్రి వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం.. ఈ మేరకు జర్నలిస్టులను అరెస్టు చేశారు.


ములుగు జిల్లా ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
ఎర్రం గారి సురేష్ కాంగ్రెస్ నాయకులు
(మల్లూరు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ )


ములుగు జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్
శ్రేణులకు మరియు అధికారులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
కాకుల మర్రి లక్ష్మణ్ బాబు బిఆర్ఎస్ ములుగు జిల్లా
అధ్యక్షులు...
కాకుల మర్రి శ్రీలత
( ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్)


ములుగు జిల్లా ప్రజలకు, అధికారులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
భూక్య జంపన్న
బిఆర్ఎస్ నాయకులు ,
(జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్)


మకర సంక్రాంతి
శుభాకాంక్షలు 2026
WISH YOU ALL A VERY HAPPY
MAKAR
SANKRANTI


సంక్రాంతి
శుభాకాంక్షలు
Happy Pongal


మంగపేట మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు
మరియు అధికారులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
ఎం డి మైముద్ (కాంగ్రెస్ నాయకులు)
మంగపేట మండల ఆటో యూనియన్ అధ్యక్షులు...


ములుగు జిల్లా ప్రజలకు కాంగ్రెస్,
కార్యకర్తలకు నాయకులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
కుంజ సూర్య
యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (తెలంగాణ)

# గొల్లెనపాడు లో సంక్రాంతి సంబురాలు ఆకట్టు కున్న ఆటల పోటీలు

- పోటీలు ప్రారంభించిన వైరా ఎస్సై పుష్పాల రామారావు, సర్పంచ్ ఆళ్ల వెంకట్రావు



చర్చ: వైరా :మండల పరిధి లోని గోల్లెనపాడు గ్రామ ఎస్సీ కాలనీలో సంక్రాంతి సందడి నెలకొంది. ఈ సందర్భంగా బుధవారం కబడ్డీ పోటీలతో పాటు పలు ఆటలను వైరా ఎస్సై పుష్పాల రామారావు,సర్పంచ్ ఆళ్ల వెంకటరావు ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనుమరుగవుతున్న మన సంస్కృతి,సాంప్రదాయాలనుకాపాడేందుకు గోల్లెనపాడులో ఇంత పెద్ద ఎత్తున ప్రతి ఏటా ఆటల పోటీలను ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీటిని తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో గొల్లెనపాడు గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు మానేరు విద్యార్థి ప్రదర్శన...



సంగారెడ్డి జిల్లా :తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని కొల్లూరులో ఈనెల 18 నుంచి 23 వరకు జరుగనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి ప్రదర్శన ఎంపికైనట్లు విద్యాసంస్థల ప్రిన్సిపల్ జి సరితా రెడ్డి తెలిపారు. ఈనెల 7 నుంచి 9 వరకు కామారెడ్డి జిల్లాలో జరిగిన 53వ రాష్ట్రస్థాయి బాల విజ్ఞానిక్ సైన్స్ ఫెయిర్ లో అద్వితీయ ప్రతిభ కనబరిచి సౌత్ ఇండియా ప్రదర్శనకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. సీనియర్స్ విభాగంలో సుస్థిర వ్యవసాయం అంశంలో సమగ్ర వ్యవసాయం పై పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమర్ నాథ్ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చి సౌత్ ఇండియా పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం అమర్ నాథ్ ను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. వ్యవసాయం, కోళ్లు, చేపల పెంపకం వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను ఒకే వ్యవస్థలో అనుసంధానించి, ఒకదాని వ్యర్థాలను మరొకదానికి ఉపయోగించుకునే విధానమే సమగ్ర వ్యవసాయ విధానం పై సమాజానికి ఉపయోగపడే ప్రదర్శనను అమర్ నాథ్ చేశారనీ కొనియాడారు. సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో కూడా అద్భుతంగా ప్రదర్శించి ఆల్ ఇండియా పోటీలకు ఎంపికై రాష్ట్రానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## సంక్రాంతి పండగ వేల తెలుగు అమ్మాయిల నిర్భంధం

- సెల్ ఫోన్లు లాక్కొని విద్యార్థినుల బంది
- భోగ శ్రావణి చొరవతో కదిలిన యంత్రాంగం



చర్చ, జగిత్యాల : సంక్రాంతి పండగ అంటేనే ఆడపిల్లలకు బోలెడు ఇష్టం. ఇలాంటి పండుగ వేల జగిత్యాల నర్సింగ్ విద్యార్థుల కు సెలవులేవని యాజమాన్యం చెప్పగా తెలుగమ్మాయిలు తమనైన ఇంటికి పంపాలని కోరినట్లు సమాచారం. కాని హాస్టల్ వార్డెన్ విద్యార్థులందరి ఫోన్లు లాక్కొని రూముల్లో బంధించినట్లు తెలిసింది. పండుగకు ఎలాగైనా ఇంటికి వెళ్లాలని తలచిన తెలుగమ్మాయిలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థినీ భోగ శ్రావణి కి సమాచారం చేరింది. స్పందించిన శ్రావణి వేంటనే నర్సింగ్ విభాగం ఉన్నాతాదికారులతో ఫోన్లో మాటా డారు. అలాగే జిల్లా వైద్యాధికారితో భోగ శ్రావణి మాట్లాడడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొన్న జిల్లా వైద్యాధికారిణి వెంటనే విద్యార్థినులను పండుగకు ఇంటికి పంపించే ఏర్పాట్లు జరిగాయి. ఈ సంఘటన జగిత్యాలలో ప్రచారం జరిగి సంచలనంగా మారింది. భోగ శ్రావణి చొరవతో తెలుగుమ్మాయిలకు పండుగ దక్కిందన్న చర్చ హిందూ వర్గాల్లో వినిపిస్తోంది.

## శ్రీశ్రీశ్రీ సాతిభవాని మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ

– జాతరను విజయవంతం చేయాలి: జేఏసీ వైస్ చైర్మన్ వీరు నాయక్



చర్చ, కొత్తగూడెం: బంజారాల ఆరాధ్య దైవాలను పూజిస్తూ ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ సాతి భవాని మహాజాతరను విజయవంతం చేయాలని బంజారా సంఘాల జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయ్ పిలుపునిచ్చారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో మహాజారత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరూనాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లి మండలంలోని రేగళ్ల క్రాస్‌రోడ్ సమీపంలో జరిగే మహా జాతరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు తదితర జిల్లాల నుంచి బంజారా బిడ్డలు, సాదు సంతులు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర లో తోల్జపూర్ సాతిభవని జాతరలా తెలంగాణ రాష్టం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ మహాజాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర సాదు, మలోత్ రమేష్ నాయక్, సొమ్ల సాదు, సంపత్ సాదు, శివశక్తి నీలా మాత, రాందాస్ సాదు, మాలోత్ శివ నాయక్, ధరావత్ కృష్ణ నాయక్, వంకోడోత్ బద్రు నాయక్, భూక్య దేవ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిజెపి నాయకులు..

- ప్రతిపక్షాల ఆటలు ఇక సాగవు
- కరీంనగర్లో కాంగ్రెస్ కు తిరుగులేదు
- ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే విజయం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- కాంగ్రెస్ లో పలువురు బిజెపి నాయకుల చేరిక





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్లో బిజెపి, బీఆర్ఎస్ ఆటలు ఇక సాగవనీ, ప్రజలు ఆ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నగరంలో బుధవారం 39 వ డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు తంగెళ్ల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు కరీంనగర్లో కాంగ్రెస్ కు ఇక తిరుగు లేదని, ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని అన్నారు. ప్రస్తుతం బిజెపి, బీఆర్ఎస్ పార్టీని కరీంనగర్ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని తెలిపారు. బిజెపి నేతలు వి.ప్రసాద్, ఎం.ప్రవీణ్, గణేష్, ఎస్.అనిల్, ఎస్.అశోక్, ఎస్.మార్కండేయులు, సంపత్, క్రాంతి, సిలగాని రవి, వడ్నాల రాజమౌళి, ఎస్.ప్రవీణ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల బుధవారం ఏకాదశి పురస్కరించుకొని కరీంనగర్ మార్కెట్ రోడ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రాజేందర్ రావు పేరిట అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

# వందేళ్ల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సమరశంఖం

- జనవరి 18న ఖమ్మం గడ్డపై ఎర్రదండు కవాతు
- సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



చర్చ,కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, ఈ నెల 18న ఖమ్మం నగరంలో నిర్వహించనున్న శతాబ్ది ముగింపు ఉత్సవాల బహిరంగ సభను అప్రతిహత విజయవంతం చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబిర్ భాషా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని హేమచంద్రాపురం, కోరుకొండ, తెలగారమవరం, శ్రీనగర్ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, గడ్డిగుట్ట, శేషగిరినగర్, లోతువాగు, లక్ష్మీదేవిపల్లి, అనిశెట్టిపల్లి, పట్టణపరిధిలోని రామవరం, బూడిదగడ్డ, బర్మా క్యాంపు తదితర గ్రామాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ శతాబ్ద కాలంగా ఎర్రజెండా పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తోందని, భూ పోరాటాల నుండి హక్కుల సాధన వరకు సిపిఐ అగ్రభాగాన నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఖమ్మం సభ ఒక దిక్సూచిలా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామగ్రామాన కార్మికులు, కర్షకులు, మేధావులు ఈ సభకు భారీ ఎత్తున తరలిరావాలని, ప్రజాస్వామ్య రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశాల్లో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గెడ్డాడు నగేష్, పల్లపోతు సాయి, లగడపాటి రమేష్, లక్ష్మారెడ్డి, వైకాని కృష్ణ, రాజు, జర్పుల మురళి, సాదిక్ పాషా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై పోరాటం వాటి పరిష్కారమే సిపిఐ ధ్యేయం



- వందేళ్ల స్పూర్తితో బలమైన ఉద్యమాలు
- సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను జయప్రథం చేయండి
- ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
- మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు



చర్చ,కొత్తగూడెం: సిపిఐ శత వసంతాల సాక్షిగా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్లు కూడా ముందుకుసాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ కార్యదర్శులు, పట్టణ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ల అత్యవసర సమావేశం స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే భారత గడ్డపై ఆవిర్భవించిన సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు సిపిఐ రాజీలేని పోరాటం చేసిందని, ఈ మహా సంగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు రక్త తర్పణం చేశారని చెప్పారు. భూమి కోసం భుక్తి కోసం నిరంకుశ నిజాంను గద్దెదింపేందుకు జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణ త్యాగాలు చేశారని, వేలాది గ్రామాలు విముక్తి పొందగా, పది వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకు ఉందని, అదే విధంగా తెలంగాణ మలిదశ పోరాటంలో సిపిఐ పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సిపిఐ వందేళ్లుగా ముందుకు సాగుతోందని, రానున్న శత వసంతం కూడా ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తేజ పూరితంగా ముందడుగు వేద్దామన్నారు. దేశంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కషాయికరణ వైపు వేగంగా అడుగులేస్తోందని, హిందుత్వ ఎజెండాతోముందుకు సాగుతూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు. మోడి సర్కార్ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ దేశ సంపదను కారు చౌకగా అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్ దారుల చేతుల్లో పెడుతూ దేశాన్ని పేదరికం వైపుకు పరుగులు తీయిస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటీ కరణ చేసేందుకు చూస్తోందని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టి దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని మండిపడ్డారు. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజానికాన్ని కట్టుబానిసలుగా మార్చేందుకు చూస్తున్న బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఇందు కోసం కమ్యూనిస్టులు ఐఖ్యత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐఖ్యత అనివార్యమని చెప్పారు. ఈనెల 18న ఉద్యమాల పురిటిగట్ట ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వంసత ఉత్సవాల ముగింపు సభ ఐదు లక్షల మందితో వైభవంగా జరగనుందని, 40 దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు పస తగ్గిందంటూ నోళ్లు పారేసుకుంటున్న వారికి కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈ శత వసంత సభ కనువిప్పు కానుందని, ఈ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పోరేషన్కు జరిగే ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించేందుకు ఆయా డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు ఇప్పటి నుండే కృషి చేయాలని, ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గెలుపై లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, స్థితిగతుల = దృష్ట్యా కలిసివచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా కార్యవర్గసభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణా చారి, బండి నర్సింహా, గుమ్మడెల్లి దుర్గ, పల్లపోతు సాయి కుమార్, పైడిపెల్లి లక్ష్మీ, కైసర్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**చర్చ బెల్లంపల్లి :** తాండూర్ మండల పరిధిలోని రేచినిరోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుంచి జారి పడిన ఘటనలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు బెల్లంపల్లి రైల్వే హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో రైల్వే ట్రాక్ పక్కన సుమారు 45 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి తీవ్ర గాయాలతో పడి ఉండటాన్ని స్థానికులు గమనించి రైల్వే పోలీసులతో పాటు108 ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు, . వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా గాయపడిన వ్యక్తిని బెల్లంపల్లి ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు.
మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించలేదని, అతను ఎరుపు రంగు బనియన్, ఆకుపచ్చ రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు.
మృతుడి గురించి ఏవైనా వివరాలు తెలిసిన వారు 87126 58601 లేదా 98491 98382 నంబర్లను సంప్రదించాలని పోలీసులు కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శనిగరం చెరువులో రొయ్య పిల్లలు విడుదల చేసిన మంత్రి



**చర్చ:- కోహెడ:** మత్స్య అభివృద్ధి మరియు స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100 శాతం రాయితీ పై శనిగరం చెరువులో రొయ్యపిల్లలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.
కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, శనిగరం సర్పంచ్ లింగంపల్లి లక్ష్మీ నారాయణ ,మత్స్య సొసైటీ నాయకులు ,ఇతర అధికారులు , ముఖ్య నేతలు.
హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 47 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి.వాటిలో 4144 మంది సభ్యులు ఉన్నారుహుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 166 చెరువులకు గాను 38 లక్షల 92 వేల చేప పిల్లలు విడుదలకు ప్రణాళికలు వేయగా ఇప్పటి వరకు 26 చెరువుల్లో 26 లక్షల 69 వేల 860 చేప పిల్లలు విడుదల చేయడం జరిగింది.దీని వ్యయం 46.08 లక్షలుహుస్నాబాద్ నియోజకవర్గంలో 2 చెరువులకు గాను 5 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయుటకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. దీని వ్యయం 13.58 లక్షలు.
శనిగరం రిజర్వాయర్ లో మొత్తం 9.87 లక్షలు ఇందుకు గాను ప్రభుత్వం 17.04 లక్షలు ఖర్చు చేసిందిశనిగరం రిజర్వాయర్ లో ఈ సంవత్సరానికి గాను 4.00 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయగా ప్రభుత్వం 10.84 లక్షలు ఖర్చు చేయడం జరిగిందిఅందరికీ భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు శనిగరం చెరువులో



రొయ్యపిల్లలు విడుదల చేయడం జరిగిందిమత్స్య సంపద ప్రకృతి లో పెరిగేది శరీరానికి ఆరోగ్యానికి చేపలు మంచివిచెరువుల్లో ప్రభుత్వమే చేప పిల్లలు ,రొయ్యలు విడుదల చేస్తుంది.
కరీంనగర్ ,హుస్నాబాద్ చెరువులో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు చేప పిల్లలు విడుదల చేశారుమన చెరువుల్లో రొయ్యపిల్లలు విడుదల చేస్తున్నాం మీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.రాజీవ్ రహదారి మెయిన్ రోడ్డు పై ఫిష్ మార్కెట్ పెట్టాలని ప్రతిపాదనలు చేశా.కరీంనగర్ ,గోదావరి ఖని ఇతర జిల్లాల వాళ్ళు హైదరాబాద్ నుండి వచ్చి పోయే వరకు కొనుగోళ్ళు చేస్తారుస్థల సేకరణ జరగగానే ఇక్కడ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తాం.బొమ్మ చేపల ఉత్పత్తి కరీంనగర్ కేంద్రంగా ప్రకటించారుశనిగరం చెరువులో చేప పిల్లలు పెంపకానికి అనువుగా ఉంది.. అక్కడ నుండి పిల్లలు పోయాయి
మత్స్య సంపద పై ప్రభుత్వం ఉపాధి కల్పన కు చర్యలు తీసుకుంటుంది.చేప ఉత్పత్తి కేంద్రాల్లో చేప పిల్లలు పెంపకాలు జరుగుతున్నాయి ముదిరాజ్, గంగ పుత్రుల కోసం వాకిటి శ్రీహరి గారు తపన పడతారుఉత్తర తెలంగాణ లో అయిన కరీంనగర్ జిల్లాల్లో ప్రతి చెరువులో చేప పిల్లలు వేయాలి
వరదలకు ముందు వేయడం వల్ల చేప పిల్లలు కొట్టుకుపోతున్నాయిప్రతి సంవత్సరం వరదలు పోయిన తర్వాత నే అన్ని చెరువుల్లో చేప పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాలి.
మరింత శ్రమ పడి రాజకీయాలు అతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాంఏ సమస్య ఉన్న పరిష్కారం చేసుకుందాం.
గ్రామాల్లో శానిటేషన్ , గ్రీనరీ ,ప్లాంటేషన్ మీ పరిధిలో ఉన్నవి మీరు చేయండి.బద్దిపడగ మీదుగా బ్రిడ్జి కూడా వస్తుంది
చేప పిల్లలు,రొయ్యలు మనకి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుడానికి ఉపయోగపడుతుంది.

# కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే

- కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి
- కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ విజ?ప్తి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన 51 డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బండారు వేణు
- బండారు వేణుతోపాటు 50 మంది బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక
- బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ సాధినేని మునీందర్, రాంనగర్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, మంకమ్మ తోట గాజె శివరాం
- కాషాయ కండువా కప్పి ఆయా నేతలను పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్
- కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ





**చర్చ:-బ్యూరో కరీంనగర్:** మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజప్తి చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో బీజేపీ కార్పోరేటర్లను గెలిపించాలని కోరారు. తద్వారా కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నయాపైసా ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ తోపాటు అధికారంలోకి లేని బీఆర్ఎస్ కు ఓటేయడంవల్ల అభివృద్ధి ఆగిపోయే ప్రమాదముందని తెలిపారు.ఈరోజు బీఆర్ఎస్ కు చెందిన 51వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మల్లంపహడ్ మాజీ సర్పంచ్ సాధినేని మునీందర్, 46వ డివిజన్ సీనియర్ నేతలు ప్రమోద్ రావు, గాజె శివరాం బీజేపీలో చేరారు. వీరితోపాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బండారు వేణు, సాధినేని మునీందర్, ప్రమోద్ రావు, గాజె శివరాం మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చిన నిధులవల్లే కరీంనగర్ కార్పొరేషన్ లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. బండి సంజయ్ కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను తీసుకురావడంవల్లే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని తెలిపారు స్మార్ట్ సిటీ నిధులు, అమృత్ నిధులుసహా అనేక రూపాల్లో కేంద్రం నిధులు విడుదల చేస్తోందన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ చేస్తున్న క్రుషికి ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, నగర మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులతో రేవంత్ రెడ్డి పై అభిమానం చాటిన దంపతులు




**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:** రేవంత్ రెడ్డిపై అభిమానంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన గోగూరి అంజలి, శ్రీనివాస్ రెడ్డి దంపతులు ముగ్గుతో రేవంత్ రెడ్డి చిత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తమ ఇంటి ముందు ముగ్గులతో సీఎం రేవంత్ రెడ్డి బొమ్మను వేసి అభిమానాన్ని చాటుకున్నారు. సంక్రాంతి అంటేనే ఒక కొత్త ధనానికి స్వాగతం పలికే శుభతరణంగా భావిస్తారని, తెలుగువారి విశిష్ట పండగ అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఇలా సంక్రాంతి ముగ్గులతో అభిమానాన్ని చాటుకుంటున్నారని ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ తెలిపారు. అందరికి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఈ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

# గాలిపటం ఎగరవేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





**చర్చ:- హుస్నాబాద్:** పట్టణంలో ఎల్లమ్మ చెరువుకట్టపై కైట్ ఫెస్టివల్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక నాయకులతో కలిసి గాలి పటాలు ఎగురవేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ప్రజలకు భోగి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు నిన్న హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ జరిగింది.40 దేశాలు పాల్గొన్నాయి.వందల మంది కైట్ ప్లేయర్స్ వచ్చారు1200 స్వీట్లు,పిండి వంటల స్టాల్ ఏర్పాటు చేశారువచ్చే ఏడాది లోపు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు టూరిజం స్పాట్ గా మార్చుకుంటాం.వచ్చే సంక్రాంతి కి ఇక్కడ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ఏర్పాటు చేసుకుందాం మహా సముద్రం గండి ,సర్దార్ పాపన్న గుట్టలు , భైరవ స్వామి గుడి , అర్బన్ పార్క్ , రాయికల్ వాటర్ ఫాల్స్ , ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ ఆలయం, పొట్లపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయం , కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం ,గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్ట్ తో హుస్నాబాద్ టూరిజం,ఉపాధి , విద్య, అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందిరంగురంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండగ జరుపుకోవాలి.

# భవిత డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలకు ఘనంగా ముగింపు





**చర్చ బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని భవిత డిగ్రీ కళాశాలలో బి ఆర్ ఎస్ నాయకుడు బెడ్డల విజయ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ, మహిళలు, యువతలోని సృజనాత్మకతను వెలికి తీయడంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను కాపాడుతూ, ముగ్గుల వంటి కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బత్తుల సుదర్శన్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సుభాష్ రావు, సుందర్ రావు, ధర్మేందర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం గా పరివేద సమ్మక్క- సారలమ్మ జాతర




**చర్చ:- కోహెడ : మండలంలోని పరివేద గ్రామంలో :** మినీ మేడారంగా పురాతనమైన అమ్మవారి జాతరైన పరివేద సమ్మక్క- సారాలమ్మ జాతరకు ఆహ్వానం పలుకుతూ

బుధవారంరోజున కరీంనగర్ లో ఆయన నివాసంలో స్థానిక ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించినపరివేద సమ్మక్క- సారాలమ్మ జాతర కమిటీ సభ్యులు కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులవెంట బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం, బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్,పరివేద బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు పెండ్యాల సంపత్ రెడ్డి తో పాటుగాపరివేద సర్పంచ్ జాతర కమిటీ సభ్యులు మీస కొమురయ్య, మాజీ సర్పంచ్ చాడ సుదర్శన్ రెడ్డి, చాడ రాజిరెడ్డి, గుంట మల్లయ్య, కూరేళ్ల వేణు, గవ్వ వీరా రెడ్డి,పొన్నం శ్రీనివాస్, సిసిపల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు మానేరు విద్యార్థి ప్రదర్శన




**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని కొల్లూరులో ఈనెల 18 నుంచి 23 వరకు జరుగనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి ప్రదర్శన ఎంపికైనట్లు విద్యాసంస్థల ప్రిన్సిపల్ జి సరితా రెడ్డి తెలిపారు. ఈనెల 7 నుంచి 9 వరకు కామారెడ్డి జిల్లాలో జరిగిన 53వ రాష్ట్రస్థాయి బాల విజ్ఞానిక్ సైన్స్ ఫెయిర్ లో అద్వితీయ ప్రతిభ కనబరిచి సౌత్ ఇండియా ప్రదర్శనకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. సీనియర్స్ విభాగంలో సుస్థిర వ్యవసాయం అంశంలో సమగ్ర వ్యవసాయం పై పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమర్ నాథ్ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చి సౌత్ ఇండియా పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం అమర్ నాథ్ ను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. వ్యవసాయం, కోళ్లు, చేపల పెంపకం వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను ఒకే వ్యవస్థలో అనుసంధానించి, ఒకదాని వ్యర్థాలను మరొకదానికి ఉపయోగించుకునే విధానమే సమగ్ర వ్యవసాయ విధానం పై సమాజానికి ఉపయోగపడే ప్రదర్శనను అమర్ నాథ్ చేశారనీ కొనియాడారు. సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో కూడా అద్భుతంగా ప్రదర్శించి ఆల్ ఇండియా పోటీలకు ఎంపికై రాష్ట్రానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## మల్కాపేటలో ఘనంగా సంక్రాంతి క్రికెట్ పోటీలు

- క్రీడలతోనే మానసిక ఉల్లాసం: ఎస్సై ప్రశాంత్ రెడ్డి



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** సంక్రాంతి పండుగ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో క్రికెట్ పోటీలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. మల్కాపేట సర్పంచ్, కోనరావుపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బోయినీ దేవరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా పోటీలకు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి ప్రాణాంతక వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై ప్రశాంత్ రెడ్డి హితవు పలికారు. మద్యం ఇతర చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, చక్కగా చదువుకొని ఉద్యోగాల్లో స్థిరపడాలని యువకులకు సూచించారు. క్రీడలు ఆడటం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.అనంతరం బోయినీ దేవరాజు యువతను చెడు వ్యసనాలకు దూరం చేసి, వారిని శారీరకంగా, మానసిక చురుగ్గా ఉంచేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు హేయమైన చర్య

- జర్నలిస్టులను అర్ధరాత్రి అరెస్టు చేయడం సరైంది కాదు

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**




**చర్చ,కొత్తగూడెం:** ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టు హేయమైన చర్య అని,జర్నలిస్టుల అక్రమ అరెస్టును,ఎన్టీవీ కార్యాలయంలోకి చొచ్చు కొని వెళ్లి సోదాలు చేయడాన్ని ఖండిస్తు న్నామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు .బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియాకు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉందని అంతేకాని ప్రశ్నించే వారిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టులు చేయడం, జర్నలిస్టులను వారి కుటుంబ సభ్యులను భయబ్రాంతులకు గురిచేయడం జర్నలిస్టుల ఇళ్ళ తలుపులు బద్దలు కొట్టడమేంటని ప్రశ్నించారు.ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏడవ హామీ ప్రజాస్వామ్యం అని చెప్పిన రేవంత్ రెడ్డి మాటలకు,చేతలకు పొంతన లేకుండా పాలన కొనసాగుతోందని విమర్శించారు.ఎటువంటి నోటీసులు,సెర్చ్ వారెంట్ లేకుండా ఎన్టీవీ కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లి సోదాలు నిర్వ హించడం లాంటి దుర్మార్గపు చర్యలను మానుకోవాలన్నారు.మీడియా సంస్థలను భయపెట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూస్తుందని,సిట్ వేసిన ప్రభుత్వం సిట్ విచారణ జరగకముందే అరెస్టు చేసిన ముగ్గురు జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఈ రంగ వల్లులు ఆడ బిడ్డల కళారూపాలు

- పోటీలో గెలుపు ఓటములు సహజం
- ఎంఎల్ కూనంనేని
- బహుమతులు ప్రధానం చేసిన ఎంఎల్ఏ



**చర్చ, కొత్తగూడెం:** చక్కగా చూడముచ్చటి రంగులతో వేసిన ఈ ముగ్గులు ఆడ బిడ్డల కళారూపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో రోడ్, 7 నెంబర్ బజార్, పంజాబ్ గడ్డ ఏరియాల్లో సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి కూనంనేని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపు ఓటములు సహజమని, ముగ్గుల వేసిన ప్రతీ ఒక్కరికీ బహుమతులు రావడం సాధ్యం కాదని, ముగ్గులో ఉన్న కళారూపాన్ని, రంగుల అమరిక, పండుగ శోభ ఉట్టి పడేలా వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు విజేతలను నిర్ణయిస్తారని చెప్పారు. బహుమతులు సాధించిన వారు మరింత కళాశోభితంగా ముగ్గులు వేసి ప్రతిభకు పదను పెట్టుకోవాలని, బహుమతులు రాని వారు కొత్త మెలుకులు నేర్చుకుని రాబోయే రోజుల్లో బహుమతులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. సంక్రాంతి పండుగ రైతులు, రైతు కూలీల పండుగని, శ్రమకి తగిన ఫలితం ఇళ్లకు చేరిన వేళ ఆనందోత్సాహాల నడుమ చేసుకునే ముచ్చటైన వేడుకని చెప్పారు. మారుతున్న కాలంలో ముగ్గులు వేయడం, కల్లాపులు చల్లడం, ఇల్లు అలకడం వంటివి తగ్గిపోయాయని, ఎక్కడ చూసినా ఫ్లోరింగ్, టైల్స్ కనిపిసు _న్నాయని చెప్పారు. ముగ్గులు వేయడం, అలకడం వంటివి చేయడం ద్వారా శాస్త్రోక్తమైన లాభాలు ఉంటాయని, శరీరంలోని నాడుల కదలికలు జరగడం ద్వారా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి పర్వదినాల సందర్భంగా అయినా ముగ్గులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని, రాబోయే రోజుల్లో మరింత ఉజ్వల భవిష్యత్తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సుమారు 300 మంది వరకు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, న్యాయనిర్ణేతగా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, లక్ష్మీ, క్రైసర్, షాహిన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాల సహాయంతో కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడులు...






**చర్చ, సత్తుపల్లి:** ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు కోడి పందేల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, డ్రోన్ల సహాయం కోడి పందేలు జరుగుతున్న స్థావరాలను గుర్తించడంలో ఖమ్మం జిల్లా పోలీసులు నిమగ్నమయ్యారు.సత్తుపల్లి సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ల నిఘా బృందాలు దాడులు నిర్వహించి కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో నిషేధిత జూద కార్యకలాపాలను అరికట్టడానికి, నిఘా పెంచి, నిందితులను పట్టుకోవడానికిడ్రోన్ కెమెరాలను ఉపయోగించి కోడి పందేలను పర్యవేక్షిస్తున్నారు, పోలీసులు డ్రోన్ కెమెరాలను ఎగురవేసి, కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను, జనసమూహాలను, పందేల రాయుళ్లను గుర్తించడం సులభమవుతోందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు.చట్టాన్ని అమలు చేయడం: కోడి పందేలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల లక్ష్యంగా డ్రోన్ల ద్వారా సమాచారం సేకరించి, దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు.నిషేధిత కార్యకలాపాలలో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకోవడం,కోడి పందేలకు స్థలాలు కేటాయించిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం. సంక్షిప్తంగా, డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందాల నిఘా, నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారు.

# కొత్తకొండ ఆలయ ఆవరణలో ఉచిత త్రాగునీటి కేంద్రం




**చర్చ:- హుస్నాబాద్: నియోజకవర్గంలో :** ఉచిత త్రాగు నీటి కేంద్రాలు ప్రారంభం జన్నపునేని సురేందర్ రెడ్డి సూచన మేరకు జీూ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగు నీటి వసతిహుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ఆవరణంలో భక్తుల సౌకర్యార్థం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీూ= సూచన మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగు నీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఉచిత త్రాగు నీటి కేంద్రాన్ని శ్రీ వీరభద్ర ఆటో యూనియన్ అధ్యక్షులు జాటోతు కిషన్ నాయక్ గారి ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జీూ= ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కాశిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వీరభద్ర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు జీూ= ఆదేశాల మేరకు త్రాగు నీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.భక్తులు ఉచిత త్రాగు నీటిని ఉపయోగించుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో అరుణ్,శివ,బోనగిరి అనిల్,ఎలబాక రమేష్,దరావత్ కిషన్, ఉప్పుల రమణ,సైదులు వీణ,సూర్యం,కదాసు ప్రవీణ్, వెంకట స్వామి గులోలోతు,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



**చర్చ, సత్తుపల్లి:** తెలుగు ప్రజలకు,రైతు సోదరులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.సత్తుపల్లి అశ్వారావుపేట కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రోజు దమ్మపేట మండల పరిధిలోని ఆయన స్వగ్రామం గండుగులపల్లి లో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చారుఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారందరినీ ఆప్యాయంగా పలకరించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పలు విషయాలపై వారితో మాట్లాడుతూ చక్కని పాడి పంటలతో రైతుల ఇళ్లలో సంతోషాలు నిండాలి అని రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ పాలన ఉందని సంక్రాంతిపండుగ పర్వదినాలతో ఈ మూడురోజులు పల్లెలుకళకళలా డతాయో అదే విధంగా సంవత్సరం పొడవునా కళ కళలడుతూ ఉండాలని,పాడి పంటలు పశు సంపదతో రైతులు సంతోషంగా ఉండాలి అని ఆధునిక టెక్నాల జీతోవ్య వసాయరంగంలో విప్లవాత్మక మార్పులు రైతులకు వరంగా మారాలి అన్నారు మంత్రి తుమ్మల అన్నారు.

### శ్రీరాంపురంలో మొక్కలు నాటిన మంత్రి తుమ్మల


దమ్మపేట మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలో బుధవారం రోజు ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తువ ్మల నాగేశ్వరరావు మొక్కలు నాటారు. శ్రీరాంపురం గ్రామ సమీ పంలో గ్రామస్తులు వాకింగ్ ట్రాక్ కోసం ఏర్పాటు చేసుకున్న రోడ్డుకు ఇరువైపులా మంత్రి తుమ్మల మొక్కలు నాటారు. వేసిన ప్రతి మొక్క బ్రతికే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తువ ్మల ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కు, గ్రామస్తులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు నున్నా రత్నారావు, దొడ్డా ప్రసాదు, పైడి వెంకటేశ్వరరావు, నాగప్రసాద్, అచ్యుతరావు, కె.వి తోపాటు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు, శ్రీరాంపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# టెంపుల్ సిటీగా వేములవాడ

- వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తా
- ఒక కన్ను దేవాలయంపై, మరో కన్ను పట్టణ అభివృద్ధిపై
- ఎన్నికలు రాగానే భావోద్వేగ ప్రసంగాలతో రాజకీయాలు
- రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకొని ఓటు వేయాలని విజ్ఞప్తి
- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వేములవాడ పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుండి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ వరకు మొత్తం 3.6 కిలోమీటర్ల పరిధిలో 146 పోల్స్‌తో సుందరీకరణ పనులకు సుమారు 5 కోట్ల 25 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద 1 కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ నిధులు విడుదలవుతున్నాయని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధే లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టు వద్ద నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం 1.30 కోట్లు, బీసీ భవన్ 1.30 కోట్లు, ఎస్టీ భవన్ 1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లిం సోదరులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని తెలిపారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజల సూచనలతో మరిన్ని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకువస్తామని విప్ ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.

**ఎన్నికల రాజకీయాలు..**

ఫెడరల్ స్ఫూర్తితో పాలన సాగాలంటే సర్పంచ్ చేయాల్సిన పని సర్పంచ్, ఎంపీపీ చేయాల్సిన పని ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ చేయాల్సిన పని మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యేలు చేయాల్సిన పనులు ఎమ్మెల్యేలు, ఎంపీలు చేయాల్సిన పనులు ఎంపీలు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎన్నికలు రాగానే భావోద్వేగ ప్రసంగాలతో ప్రజలను గందరగోళానికి గురి చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న శక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గతంలో వేములవాడ మున్సిపల్‌ను బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చారని,అలాగే బీజేపీకి అవకాశం ఇచ్చినప్పుడు జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తుచేసుకోవాలన్నారు. ప్రస్తుతం తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించి, రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పరిపాలన కోసం కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కావడంతో, వేములవాడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ చేతుల్లో ఉంటే మరిన్ని నిధులు, మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వేములవాడను ఆధ్యాత్మిక పట్టణంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ఒక కన్ను దేవాలయంపై, మరో కన్ను పట్టణ అభివృద్ధిపై పెట్టి పట్టణాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నది కాంగ్రెస్ పార్టీ నినాదమన్నారు. గతంలో బిఆర్ఎస్, బీజేపీ పాలనలతో పోల్చి, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రజలు విజ్ఞులు, చైతన్యవంతులు అని, జరుగుతున్న పరిణామాలను గమనించి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలిచి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తేనే వేములవాడ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. భోగి, సంక్రాంతి పర్వదినాల సందర్భంగా మరోసారి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వేములవాడ పట్టణ ప్రజలు తమ ఆశీస్సులు, సహకారం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్

**చర్చ:- హుస్నాబాద్:**మహిళా ఐఏఎస్ అధికారిపై మీడియాలో ప్రసారమైన కథనంపై ఎటువంటి విచారణ చేయకుండా, ముందస్తు నోటీసు ఇవ్వకుండా సిట్ పోలీసులు ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హుస్నాబాద్ డివిజన్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎన్టీవీలో వచ్చిన కథనానికి జర్నలిస్టులు దొంతు రమేశ్, పరిపూర్ణ చారి, సుధీర్ లను బాధ్యులను చేస్తూ 'సిట్' పోలీసులు ముందస్తునోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే కథనాలకు ఆ సంస్థ ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో పాటు సంస్థ యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆరోపించారు. సంస్థలో పని చేసే జర్నలిస్టులను, ఇతర ఉద్యోగులను బాధ్యులను చేసి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తమది ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వంలోని అధికారులు అనుసరిస్తున్న విధానంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిజంలో మూడు దశాబ్ధాలుగా పని చేస్తున్న ఈ ముగ్గురు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయటం వెనుక కుట్ర ఉన్నట్లు కనిపిస్తోందని తెలిపారు .సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే సదరు జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలోనూ ముందుండి పోరాటం చేశారని తెలిపారు.



జర్నలిజం వృత్తిలో సరైన వేతనాలు లేకపోయినా...వృత్తి పట్ల ఆసక్తితో యాజమాన్యాలు చెప్పినట్లు పని చేయాల్సివస్తుందని అన్నారు. బలహీనవర్గానికి చెందిన ఈ ముగ్గురు జర్నలిస్టులను సిట్ అధికారులు అరెస్టు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. బాధ్యులైన యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా అమాయక జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైందికాదని, ఈ అక్రమ అరెస్టులు ఇతర జర్నలిస్టులను భయపెట్టేందుకు చేస్తున్న చర్యలని అన్నారు. ఈ సమావేశంలో టి డబ్ల్యూ జేఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు వరియోగుల మురళీధర్ స్వామి, జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ, డివిజన్ అధ్యక్షుడు గుర్రపు శ్రీనివాస్ డివిజన్ కార్యదర్శి జనవేణి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు కొత్త పూర్ణచందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు చెరుకు సతీష్,, మీడియా కన్వీనర్ మార్క రాజు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ముసుగులో 'హనీ ట్రాప్'.. దంపతుల అరెస్ట్

- వంద మందికి పైగా బాధితులు
- నగ్న వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్న భార్యాభర్తల బాగోతం బట్టబయలు







**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** సోషల్ మీడియా వేదికగా అమాయకులను, వ్యాపారవేత్తలను ఆకర్షించి, వారితో ఏకాంతంగా గడిపిన దృశ్యాలను రికార్డు చేసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న కిలాడీ దంపతులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంచిర్యాల జిల్లాకు చెందిన దంపతులు గత కొంతకాలంగా కరీంనగర్ రూరల్ పరిధిలోని ఆరేపల్లి 'శ్రీ సాయి నివాస' అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారని, భార్య తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఆకర్షణీయమైన ఫోటోలు పెడుతూ యువకులను, వ్యాపారస్తులను ప్రలోభపెట్టేదని, సంప్రదించిన వారితో డబ్బులు మాట్లాడుకుని తన నివాసానికి పిలిపించుకుని వారు ఏకాంతంగా ఉన్న సమయంలో, భర్త రహస్యంగా మొబైల్ ఫోన్లలో నగ్న వీడియోలను చిత్రీకరించేవాడని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి మీడియాకు కేసు వివరాలను తెలిపారు.

**లక్షల్లో వసూళ్లు – విలాసవంతమైన జీవితం:**

హనీ ట్రాప్ చేసిన వీడియోలను చూపిస్తూ బాధితులను భయపెట్టి సదరు దంపతులు భారీగా డబ్బులు వసూలు చేసేవారు. ఈ అక్రమ సంపాదనతో వారు అపార్ట్మెంట్ ఈఎంఐలు కట్టడమే కాకుండా, టాటా కారును కొనుగోలు చేశారు. తమ ఇంట్లో ఖరీదైన సోఫా సెట్లు, ఏసీలు ఏర్పాటు చేసుకుని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఇప్పటివరకు సుమారు 100 మందిని వీరు ట్రాప్ చేసినట్లు సమాచారం.

**వెలుగులోకి తెచ్చిన బాధితుడు:**

కరీంనగర్ కు చెందిన ఒక వ్యక్తి గత ఏడాది కాలంగా వీరి వద్దకు వెళ్తున్నాడు. అతని వద్ద నుండి ఇప్పటికే సుమారు 14 లక్షల రూపాయలను వసూలు చేసిన దంపతులు, అదనంగా మరో 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, లేదంటే వీడియోలు వైరల్ చేసి చంపేస్తామని బెదిరించారు. ప్రాణభయంతో సదరు బాధితుడు నిన్న (13.01.2026) కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది.

**పోలీసుల మెరుపు దాడి:**

ఏసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ రోజు ఉదయం 8 గంటల సమయంలో టేస్టీ దాబా వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి నేరానికి ఉపయోగించిన కారునగ్న వీడియోలు ఉన్న మొబైల్ ఫోన్లు బాధితుడి నుండి తీసుకున్న చెక్ లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా వారు నేరాన్ని ఒప్పుకున్నారని, మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి 14 రోజుల రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు. 24 గంటల్లోనే కేసును ఛేదించిన సిబ్బందిని ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు.

**పోలీసుల విజ్ఞప్తి:**

సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తుల ట్రాప్ లో పడకూడదని, ఎవరైనా ఇలాంటి వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరారు.

## సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుభాకాంక్షలు




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగగా సంక్రాంతి నిలుస్తుందని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు తమ జీవితాలను ప్రారంభించుకోవాలని, కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

## గ్రామ పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ప్రణవ్...

- ప్రజా ప్రభుత్వంలో అందరికి ఆమోదయోగ్యంగా నిధుల విడుదల..
- గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి.
- నియోజక వర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు..



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని గ్రామ పం చాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా నిధులు కేటాయిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇటీవలే సన్నవడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో 500 బోనస్ చెల్లించామని, ఇప్పుడు గ్రామపంచాయతీలకు నిధులు చెల్లించామన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ ప్రణవ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి పండగ ఆనంద లోలికలు ఉండాలి

- ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన వైరా మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ భానోత్ చంద్రవతి



**చర్చ: వైరా :** సంక్రాంతి పర్వదినాన ప్రతి ఒక్క కుటుంబంలో ఆనంద డోలికలు వర్ధిల్లాలని వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రవతి అన్నారు బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం హనుమాన్ బజార్ లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ భాను చంద్రావతి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని అందరికీ దేవదేవుడు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రవికుమార్ మందరపు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందజేత




**చర్చ:వైరా :**వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోలయన్స్ క్లబ్ కోశాధికారి గద్దె నీరజ పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళకు సాయిబాబా మందిరంలో లయన్ మెంబర్ తిరుపతి శ్రీనివాసరావు చొరవతో కుట్టు మిషన్ ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతులు మీదుగా బుధవారం జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎంతో మంది నిరుపేదలను ఆదుకుంటూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుందని ఆయన తెలిపారు ఇందిరమ్మ కాలనీకి చెందిన ప్రమాదవశాత్తు గాయపడిన మహిళకు లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పదివేల రూపాయలు అందించామని అదే స్ఫూర్తితో ఎంతోమంది చదువుకు దూరమైన నిరుపేద విద్యార్థులను గతంలో కూడా ప్రభాకర్ రావు ఆదుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇదే స్ఫూర్తితో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న క్లబ్ కోశాధికారి గద్దెనీరజ ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు కూడా ఈరోజు జరుపుకోవడం ఆనందదాయకమని ఆయన అన్నారు ప్రతి క్లబ్ సభ్యులు తమ తమ పెళ్లిరోజులు పుట్టినరోజులు సేవా కార్యక్రమాలకు సేవ ద్వారా అందించి అర్హులైన నిరుపేదలను అందర్నీ ఆదుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను మురళీకృష్ణ తెలియజేశారు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి లయన్స్ క్లబ్ సభ్యులందరూ ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ తిరుపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# పల్లెల్లోసంక్రాంతి శోభ

- సంక్రాంతి వచ్చింది తుమ్మెద సరదాలు తెచ్చిందే తుమ్మెద
- భోగి మంటతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు
- పట్నం నుంచి పల్లెకు చేరిన ప్రజలు
- సాంప్రదాయ వస్త్రాల్లో యువతీ యువకులు సందడి



చర్చ:వైరా :వైరా మండలంలో పండగ కళతోపల్లెలుకళకళలాడుతున్నాయి రంగురంగుల ముగ్గులు వాకిట్లో గొబ్బిళ్ళు కోడిపందాలు హరిదాసుల కీర్తనలు గాలిపటాలు దూడూ బసవన్నల ఆటల పాటలతో గ్రామాల్లో ఉత్సవ వాతావరణ సంతరించుకున్నాయి. ఇంటింటి అరిసెలు శకినాలు బూరెలు, గారెలు మురుకులు వంటి సాంప్రదాయ పిండి వంటకాలు కుంకుమలు వెదజల్లాయి. మూడు రోజులు సంక్రాంతి పండగలో భాగంగా భోగి పండుగ బుధవారం జరుపుకున్నారు. జనవరి 15న మకర సంక్రాంతి 16వ తారీకు కనుమ పండుగ ఘనంగా నిర్వహించనున్నారు భోగి పండుగ రోజు ఉదయం భోగి మంటలతో పండుగ ప్రారంభమైంది పండుగలకు తోడు మరో రెండు రోజులు అదనపు సెలవులు రావడంతో పట్టణాల్లో నివసించేవారు విద్యార్థులు ఉద్యోగాలు వ్యాపారల కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సమేతంగా పల్లెలకు చేరుకున్నారు. సంక్రాంతి వ్యవసాయదారిత పండుగ కావడంతో ఈ సమయంలో పొలాల నుంచి వచ్చిన ధాన్యం ఇంటికి చేరుతుంది చేతికి వచ్చిన పంటను చూసి రైతులు ఆనందంతో చిరునవ్వులు చిందించారు కొత్త బియ్యంతో నేరుగా అన్నం వండకుండా బెల్లం కలిపిన పరమాన్నం అప్పాలు అరిసెలు శకినాలు వంటి పిండి వంటలు తయారు చేయడం సాంప్రదాయం కొత్త బియ్యంతో పొంగలి చేసే నైవేద్యం సమర్పించారు. సంక్రాంతి పండుగలు నువ్వులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది నువ్వులు శరీరానికి వేడి కలిగించే గుణం కలిగి ఉండటంతో ఈ కాలానికి అనుకూలమైన ఆహారంగా భావిస్తారు. మారుతున్న కాలానికి తగ్గట్టు నిత్యజీవితంలో పనులుతో బిజీగా ఉండే ప్రజలకు సంక్రాంతి పండుగ ప్రశాంతత న అందిస్తుంది ఆడపడుచులు కొత్త అల్లుళ్లు కొత్తగా పెళ్లి అయిన దంపతులు పల్లెలకు చేరడంతో కుటుంబాలు ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి ముగ్గుల పోటీలు ఆటపాటలు సాంప్రదాయ వస్త్రధారణతో యువతీ యువకులు సంక్రాంతి సంబరాలను అంబురాన్ని అంటే లాగా జరు పుకుంటున్నారు లంగా వోణీలు అమ్మాయిల అందాలతో ఈ సంక్రాంతి మరింత ప్రత్యేకంగా నిలిచింది

## అడవి మోద్దులపల్లి లో కబడ్డీ పోటీలులి



చర్చ:వైరా :వైరా డివిజన్ కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామంలో శ్రీకి× ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ప్రారంభించిన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు ఏర్పాటు చేయటం చాలా సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ,మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## వాస్తు ప్రకారం ఇంటికి ఎన్ని వాష్‌బేసిన్లు ఉండాలి



వాస్తు అంటే ప్రదేశం అనే అర్థం వస్తుంది. వాస్తు శాస్త్రం అంటే ఆ ప్రదేశం విధివిధానాలను నిర్ణయించేది. మనకు పూర్వీకులు అందించిన అద్భుతమైన ఈ శాస్త్రం ఎన్నోరకాల సమస్యల నుంచి కాపాడుతోంది. అనేకరకాల సమస్యలు రాకుండా ముందుగానే నివారిస్తుంది. అటువంటి వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు నిర్మించుకున్నప్పుడు అందులో ఎన్ని వాష్ బేసిన్లు ఉండాలి దోషాలుంటే ఎలా నివారించుకోవాలి పిల్లలు చదువుకోవడానికి గది ఎక్కడ ఉండాలి? అనే వివరాలను పూర్తిగా తెలుసుకుందాం.
వాస్తు ప్రకారం ఇంట్లో ఎన్ని వాష్ బేసిన్లు అయినా ఉండొచ్చు.సరి సంఖ్య, బేసి సంఖ్య అంటూ నియమాలు లేవు.సంఖ్యతో ఎటువంటి దోషం రాదు.ఏ రూంలో అయినా పెట్టుకోవచ్చు.అయితే వాయువ్యంలో లేదంటే ఆగ్నేయంలో ఉంటే చాలా మంచిది.దక్షిణ దిక్కు గోడలకు, ఉత్తర దిక్కు గోడలకు పెట్టుకోవాలి.తూర్పు దిక్కు, పడమర దిక్కు గోడలకు పెట్టొద్దు.ఎందుకంటే ఈ దిక్కులవైపు ఉమ్మి వేయకూడదు.కిచెన్ సింక్ ఎప్పుడూ వంట స్టవ్ కు దూరంగా ఉండాలి.వీలైతే సింక్ వంటగదిలో ఈశాన్య మూలలో ఉండాలి.భోజనం చేసే చోట వాష్ బేసిన్ ఉత్తర లేదా తూర్పు గోడకు ఉండాలి.బేసిన్ నేరుగా ప్రధాన ద్వారానికి ఎదురుగా ఉండకూడదు.వాష్ బేసిన్ కుళాయిలు ఎప్పుడూ కారకూడదు.లీకేజ్ ఉంటే వెంటనే బాగుచేయించాలి.వాష్ బేసిన్ పై ఉండే అద్దం పగలకూడదు. అది తతతలాడుతూ ఉండాలి.పిల్లలు చదువుకోవడానికి కచ్చితంగా ఒక గది ఉండాలి.హాల్లో టీవీ ఉంటుంది కాబట్టి వారు శ్రద్ధగా చదవరు.పిల్లలు చదువుకునేందుకు గది ఉత్తర దిక్కులో ఉండాలి.గదిలో బరువుగా ఉండే బ్లాక్ బోర్డులు, పేపరు చార్టులు ఉత్తరం, తూర్పు గోడలకు పెట్టొద్దు.
పిల్లలు తూర్పు, ఉత్తరంవైపు తిరిగి చదువుకుంటే సరస్వతీదేవి కటాక్షం లభిస్తుంది.బ్లాక్ బోర్డులు, పేపరు చార్టులు తూర్పు, ఉత్తరం గోడలకు పెట్టొద్దు.
అలాగే పిల్లల గదిలో బాత్ రూం ను ఈశాన్యం కాకుండా ఏ దిక్కులో అయినా కట్టుకోవచ్చు.

# కరీంనగర్ లో ఘనంగా ఎమ్మెస్సార్ జయంతి

- వై.ఎస్.ఆర్ ముఖ్యమంత్రి కావడానికి ప్రతినబూనిన మొదటి వ్యక్తి యం.ఎస్.ఆర్ – మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్
- నిరాడంబరమైన జీవితంతో పేరుగాంచిన యం.ఎస్.ఆర్ జీవితం ఎంతో మందికి ఆదర్శం – సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- నేటి కరీంనగర్ పట్టణ అభివృద్ధి వెనుక నాటి యం.ఎస్.ఆర్ మూలాలు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్







చర్చ, కరీంనగర్ ప్రతినిధి:– మాజీ మంత్రి, మాజీ పార్లిమెంట్ సభ్యులు స్వర్గీయ యం. సత్యనారాయణ రావు జయంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు పలువురు నేతలు హాజరై యం. ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూమాజీ మంత్రిగా, మాజీ పిసిసి అధ్యక్షులుగా, మాజీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా పెద్దలు యం.ఎస్.ఆర్ కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి, దాదాపు తొమ్మిది రాష్ట్రాలకు వారు చేసిన సేవలను కొనియాడారు. వారు చూపిన మార్గం ఈ రాష్ట్రానికి ఈ జిల్లాకు ఎంతో ఆదర్శం,, పిసిసి అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ కి ఎంతో సేవ చేశారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై.ఎస్.ఆర్ ముఖ్యమంత్రి కావడానికి ప్రతినబూనిన మొదటి వ్యక్తి, తొమ్మిది రాష్ట్రాలకు ఇంచార్జ్ లుగా పనిచేసి ఎంతో మంది ముఖ్య మంత్రులుగా చేయడానికి కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి ముఖ్య పాత్ర పోషించారు.



మంత్రిగా, మూడు సార్లు యం.పి గా నిరాడంబరమైన జీవితంతో నిజాయితీకి నిలువుటద్దంలా, పేరుగాంచిన యం.ఎస్.ఆర్ గారు రాజకీయ జీవితంలో ఎదగడానికి వారు చూపించిన మార్గాన్ని అన్వేషిస్తూ ముందుకు సాగే విధంగా ఆదర్శప్రయమైన వ్యక్తిగా వారు గుర్తింపు పొందినారు, ప్రతి కార్యకర్తను నాయకునిగా తయారుచేయడానికి వారు పడ్డ శ్రమ, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎంతోమందికి ఆదర్శం.దేశంలో అత్యున్నత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి స్థాయి వరకు ఎదిగి, నాడు తెలంగాణ సమితి పేరుతో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తిగా, పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ఇందిరా గాంధీ గారి దృష్టికి తీసుకువెళ్లి పిసిసి అధ్యక్షులుగా నియమితులయ్యే వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన మహా నాయకుడు, 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడంలో వారి పాత్ర చాలా గొప్పది ముఖ్యంగా నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకురావాలని చేసిన వారి ఆలోచనల ఫలితంగానే నేడు ఈ నగరం స్మార్ట్ సిటీ హోదాకు అర్హత సాధించిన విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలి, ఎం ఎస్ ఆర్ గారు వేసిన నాటి మూలాలతో నేడు నగరం దినదిన అభివృద్ధి



చెందుతుందని, కరీంనగర్లో ఆర్టీసీ రీజనల్ బస్సు డిపో, శాతవాహన యూనివర్సిటీ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలలో వారి చొరవ శ్రద్ధ ఉందని గుర్తు చేసుకుంటూ వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. అనంతరం.బొబ్బిలి విక్టర్ గారి ఆధ్వర్యంలో కరీంనగర్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్ చేశారు.
మేనేని రోహిత్ అన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక కార?నా గడ్డ వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం మరియు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది.
రేకుర్తిలోని బుడిగజంగాల కాలనీలో మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమాలలో ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, నాయకులు వెన్న రాజ మల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్య సాగర్, కర్ర రాజశేఖర్, అహ్మద్ అలీ, అబ్దుల్ రెహమాన్, అమీర్, మాదాసు శ్రీనివాస్, సిరిపురం నాగప్రసాద్, శిల్ప, పర్వత మల్లేశం, సత్తినేని శ్రీకాంత్, ముల్కల యోనా, తోట అంజయ్య, కుర్ర పోచయ్య, వీర దేవేందర్, కలీం కాశి పాక రమేష్ సుంకరిగణపతి తదితరులు పాల్గొన్నారు.

# వెంగన్నపేటలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- శ్రీ" శే" కళ్యాణపు సాంబశివరావు 2026 ట్రోఫీ విజయవంతం
- పార్టీలకు అతీతంగా కొనసాగిన ఆటల పోటీలు





పలకరించుకుంటూ కన్నుల పండుగగా ఆటల పోటీలు జరిగాయి. ఇంతటి గొప్ప కార్యానికి స్పాన్సర్ చేసిన కళ్యాణపు సత్యనారాయణ భద్రమ్మ మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ" శే" కళ్యాణపు సాంబశివరావు ఊరికి చేసిన మంచి పనుల గురించి మాట్లాడుకోవడం జరిగినది. సహాయ దృక్పథం కలిగిన మంచి వ్యక్తిని మనం కోల్పోయాము అని విచారణ వ్యక్తపరిచారు. ఈ ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వారు కబడ్డీ మొదటి బహుమతి బానోత్ కేశవరావు టీం, కబడ్డీ రెండోవ బహుమతి బోడ నాగరాజ్ టీం, జరిగింది.వెంగన్నపేట గ్రామపంచాయతీలో ఎటువంటి పార్టీ విభేదాలు లేకుండా ఊరి పెద్దలు, పార్టీల నాయకులు, ప్రజలు, యువత మరియు దీనికి సహకరించిన పాలకుర్తి భాస్కర్, ఎక్కిరాల నాగేశ్వరరావు, భూక్య బాలకృష్ణ వీరందరికీ కళ్యాణపు శ్రీనివాసరావు, ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనుమోలు బుద్ధిసాగర్, దీవెల రామకృష్ణ, అనుమోలు నాగేశ్వరరావు, అనుమోలు సత్యనారాయణ, అనుమోలు వెంకటేశ్వరరావు, రమేష్, దూదిపాళ్ల శ్రీనివాసరావు, లగడపాటి మాధవరావు, దొడ్డపనేని వెంకటేశ్వర్లు, తొండపు తొలసయ్య,



చర్చ: వైరా :వెంగన్నపేట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా శ్రీ" శే" కళ్యాణపు సాంబశివరావు – 2026 ట్రోఫీలో భాగంగా కబడ్డీ వాలీబాల్ పోటీలు జరిగాయి. వెంగన్నపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలు క్రీడలతో యువతలో సంబరాలు అంబరాన్నంటాయి. యువ ఏ ఎస్ వెంగన్న పేట స్పూర్తి సందు గ్రామపంచాయతీ ప్రజలు మొత్తం ఓ దగ్గర ఉండి పండగ వాతావరణం లో వీక్షించారు. ఊరు పెద్దలు, ఊరి ప్రభుత్వ ఉద్యోగులు, ప్రవేట్ ఉద్యోగులు మహిళలు, యువకులు, పిల్లలు అందరూ ఒక దగ్గర కూడి ప్రేమగా ఆప్యాయతంగా వాలీబాల్ మొదటి బహుమతి భూక్య నవీన్ టీం ,వాలీబాల్ రెండవ బహుమతి పాలకుర్తి వివేక్ టీం బహుమతులు తీసుకున్నారు. కబాడీ పోటీలో ఉత్తమ ప్రతిభను ఘనపరిచిన వారికి బెస్ట్ రైడర్ బానోత్ కేశవరావు బెస్ట్ డిఫెండర్ గా భూక్య నాగేశ్వరరావు లకు దాసరి రవి బహుమతులు తో పాటు నగదు ను ఇచ్చారు. పి ఈ టి పీ టీ లకు సన్మానించి వారికి బహుమతులు ఇచ్చారు. వెంకటరమణ తండా యువతకు శ్రీ" శే" కళ్యాణపు సాంబశివరావు జ్ఞాపకార్థంగా వాలీబాల్ , నెట్ ఇవ్వడం జరిగింది. వెంగన్నపేట యువతకు శ్రీ" శే" దొడ్డ నరసింహారావు జ్ఞాపకార్థంగా వాలీబాల్, నెట్ ఇవ్వటం మారంపూడి సూరయ్య, పగడాల ప్రసాదు, గుండ్ల శ్రీనివాసరావు, దాసరి రవి, వడ్డె వీరయ్య, పుసులూరి రామారావు, సెక్రటరీ నవీన్, గ్రామ సర్పంచ్ భూక్య మౌనిక బాలకృష్ణ, గ్రామ ఉప సర్పంచ్ బోడా శ్రీను, వార్డ్ మెంబర్ నారపోగు సుందర్ రావు, పి ఈ టి. గొల్లమందల చలపతిరావు, పి డి పాలకుర్తి చంద్రకళ, పి ఈ టి నాగేశ్వరరావు , ఎక్కిరాల రమేష్, బుక్య కోటేశ్వరావు, సోంబత్తిని వెంకటేశ్వరరావు, ఎక్కిరాల, వెంకటేశ్వర్లు, గుర్రాల శ్రీను మరియు ప్రజలు యువత పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఘోరం 600 వీధికుక్కల మృతి పోలీసులకు ఫిర్యాదు!



**కామారెడ్డి జిల్లా:** కామారెడ్డి జిల్లాలో మానవత్వం మంటగలిసే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు గ్రామాల్లో సుమారు 600కు పైగా వీధి కుక్కలను దారుణంగా చంపేశారు. పాల్వంచ, ఫరీద్‌పేట్, బండరామేశ్వర్‌పల్లి, భవానీపేట, వాడి గ్రామాల్లో ఈ దారుణం జరిగింది. కుక్కల బెడద ఎక్కువగా ఉందనే నెపంతో ఇలా సామూహికంగా వాటిని అంతం చేయడం ఇప్పుడు స్థానికంగా పెద్ద కలకలం రేపుతోంది.ఈ దారుణానికి సంబంధించి గ్రామాల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల పైనే ఆరోపణలు వస్తున్నాయి. వారి ఆధ్వర్యంలోనే కుక్కలకు విషం పెట్టి చంపించారని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల సమస్య ఉంటే వాటికి సంతానోత్పత్తి నియంత్రణ ఆపరేషన్లు చేయించాలి కానీ, ఇలా ప్రాణాలు తీయడం చట్టవిరుద్ధమని వారు మండిపడుతున్నారు.విషయం తెలుసుకున్న జంతు హక్కుల కార్యకర్తలు వెంటనే స్పందించారు. మూల రజని, అనిత, భాను ప్రకాష్, గోవర్ధన్ బృందం మాచారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు. కుక్కలను ఎక్కడెక్కడ పాతిపెట్టారో ఆ ప్రాంతాలను గుర్తించి పరిశీలించారు. మూగజీవులను పొట్టనబెట్టుకున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు మరియు జంతు ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్ అల్వాల్‌లో కార్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం




అల్వాల్ ప్రాంతంలో బుధవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక ట్రూవేల్యూ సెకండ్ హ్యాండ్ కార్ల షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు షోరూం అంతటా వ్యాపించడంతో చుట్టుపక్కల వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆకాశంలోకి దట్టమైన నల్లటి పొగలు కమ్ముకోవడంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు వారు తీవ్రంగా శ్రమిస్తున్నారు. షోరూంలో కార్లు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో అక్కడ ఉన్న సిబ్బంది క్షేమంగా బయటపడ్డారా లేదా అనే సమాచారం ఇంకా పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉంది.ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ మంటలు అంటుకున్నాయా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ప్రమాదం కారణంగా షోరూం చుట్టుపక్కల భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆస్తి నష్టం భారీగానే ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# గొంతుకోసిన చైనా మాంజా వాహనదారుడు మృతి



**సంగారెడ్డి జిల్లా, జనవరి 14:** సంగారెడ్డి మండలం పసల్వాడి గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. చైనా మాంజా మెడకు తగిలి గొంతు కోసుకుపోవడంతో ఓ ద్విచక్ర వాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని బిహార్ రాష్ట్రానికి చెందిన అద్వైక్‌గా గుర్తించారు పోలీసులు. కొంతకాలంగా అతడు పసల్వాడిలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అయితే, ఇవాళ(బుధవారం) బైక్‌పై వెళుతుండగా చైనా మాంజా రోడ్డుకు అడ్డంగా వెళాడుతోంది. అది కంటికి కనిపించకపోవడంతో ఒక్కసారిగా అతని గొంతుకు చుట్టుకుని కోసేసింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు.అయితే, ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. మాంజా గొంతుకు లోతుగా కోసుకోవడంతో అద్వైక్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చైనా మాంజా వల్ల మనుషులు, పక్షులు, జంతువులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఇప్పటికే నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చైనా మాంజా విక్రయాలు కొనసాగుతుండటంతో అనేక మంది గాయపడుతున్నారు.కాగా.. తెలంగాణలో చైనా మాంజా విక్రయం, వినియోగం, రవాణా పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో రూ.1.24కోట్ల విలువైన చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దాదాపు 143 మందిని అరెస్టు చేశారు. వేలాదిగా బాబిన్లను పట్టుకున్నారు. అటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోనూ పోలీసులు తనిఖీలు చేసి.. చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. చైనా మాంజాను పూర్తిగా నిషేధించాలని.. ఎక్కడైనా ఈ మాంజాను విక్రయించినా, వినియోగించినా సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.


# భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల దారి మళ్లింపు వ్యవహారం




**హైదరాబాద్:** సాగు భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి జనగామ కేంద్రంగా జరిగిన ఛార్జీల దారి మళ్లింపు వ్యవహారంలో అక్రమార్కులు 'బర్ప్ సూట్' అనే ఆధునిక సాఫ్ట్‌వేర్ వాడినట్లు వెలుగులోకి వచ్చింది. చలానాల చెల్లింపు ప్రక్రియలోకి చొరబడ్డ నిందితులు, ఈ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి అక్రమాలకు పాల్పడి ఉంటారని, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చాలాకాలంగా ఇది జరుగుతోందని అధికారులు అనుమానిస్తున్నారు. జనగామలోని ప్రైవేటు ఆన్‌లైన్ కేంద్రం ద్వారా జరిగిన ఒక లావాదేవీలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.ప్రభుత్వ ఖజానాకు రూ.52 కోట్ల నష్టం : ఈ ఉదంతం బయటకు రావడంతో రెవెన్యూ అధికారులు జరిపిన ప్రాథమిక విచారణలో మొత్తం 4,800 లావాదేవీల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.52 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు తేలింది. రంగారెడ్డి, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఇలాంటి లావాదేవీలు అత్యధికంగా జరిగినట్లు గుర్తించారు. ఈ అక్రమాలపై విచారణకు ప్రభుత్వం రెవెన్యూ, పోలీసు, రిజిస్ట్రేషన్? తదితర విభాగాలకు చెందిన అధికారులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ఇప్పటికే స్లాట్లు బుక్ చేసిన ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. పోర్టల్‌లోని లోపాలను అడ్డం పెట్టుకొని నిందితులు అక్రమాలకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు.

# సంక్రాంతి రైతు ఇంట కాంతిని నింపాలి...

- మంత్రి సీతక్క సహకారం మరువలేనిది
- జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి...
- రైతులకు పట్టు వస్త్రాలు పంపిణీ...
- వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు....







**చర్చ ములుగు జిల్లా బ్యూరో జనవరి 14:( మంగపేట)** :సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో కొత్త కాంతిని నింపాలని ఆ దిశగా ప్రభుత్వాల సహకారం, ప్రకృతి కరుణ ఉండాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు బుధవారం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నాసిరెడ్డీ సాంబశివరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధిలో మంత్రి శీతక్క సహకారం మరువలేనిదన్నారు సంక్రాంతి పర్వదినం వ్యవసాయ రంగానికి ప్రతీకగా రైతులు భావిస్తారని అన్నారు ఈ మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా వివేక ఎఫ్పి ఓ , వికాస్ అగ్రి ఫౌండేషన్ మరియు వికాస్ ఫర్టిలైజర్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు జరీ పట్టు వస్త్రాలను బహుకరించటం ఈ కార్యక్రమంలో తాను కుటుంబ సభ్యులతో హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సాంబశివరెడ్డి అన్నారు తమ సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా రైతుల కోసం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని ఈ సంవత్సరం ఎంపిక చేసిన తొంబై మంది రైతులకు పట్టు వస్త్రాలను బహూకరించినట్లు ఆయన తెలిపారు తమ సంఘం పరిధిలోని రైతులందరికీ ఉచిత ప్రమాద బీమా పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించినట్లు సాంబశివ రెడ్డి ప్రకటించారు అనంతరం సంక్రాంతి కానుక గా రైతులకు జరి పట్టు రాజ్ పంచలు చొక్కా ల ను సాంబశివరెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి కి పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి కటుకూరు శేషయ్య ధూళిపాల బాలకృష్ణ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ మొయినుద్దీన్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రాజమల్ల సుకుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న జిల్లా పేసా కమిటీ అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు దొడ్డ భాస్కర్ రమేష్ కృష్ణారెడ్డి పెండ్యాల హరి కృష్ణ వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు చెట్టుపల్లి తిరుపతిరావు జడ్డి పూర్ణ ప్రసాద్ నేలపట్ల శేషారెడ్డి వంద మందికి పైగా స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య భోగి పండుగ సంబరాలను చేసుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత





**చర్చ ములుగు జిల్లా బ్యూరో జనవరి 14: (ఏటూరు నాగారం)** :రైతు సంస్కృతిని, తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ ఐక్యత -- స్నేహభావాన్ని చాటిన భోగి సంబరాలు ప్రజలే మా బలం -- ప్రజలే మా భవిష్యత్అనే సంకల్పంతో ముందుకు సాగుతూ ప్రజల మధ్యనే భోగి సంబరాలను జరుపుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు వారి సతీమణి సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి గా ఉండాలిఅని ఆకాంక్షిస్తూ ప్రజల మధ్యే మా పండుగలూ ప్రజలతో కలిసే మా సంబరాలుప్రజలతో కలిసి భోగి పండుగ సంబరాలను ఆనందంగా జరుపుకున్న లక్ష్మణ్ బాబు శ్రీలతతెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా,ఐక్యతను చాటుతూ జరిగిన భోగి సంబరాలుప్రజలతో మా అనుబంధాన్ని మరింత బలపరిచాయి ప్రజల మధ్య భోగి సంబరాలు జరుపుకోవడంతో ప్రజల గురించి బాధ్యత మాపై ఇంకా మరింత రెట్టింపు అయిందని కాకులమర్రి లక్ష్మణ్ బాబు శ్రీలత అన్నారు.ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాము. ప్రజల మధ్యన ఇంత ఆనందంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎటురునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అన్నారు.ఈ వేడుకలు పిఆర్ఆర్ యూనిటీ చారిటీ ట్రస్ట్ మరియు స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణస్తంలో నిర్వహించిన భోగిమంటల వేడుకల్లో సర్పంచ్ శ్రీలత టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు ఉప సర్పంచ్ ఎల్లయ్య టిఆర్ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి తాడూరి రఘు నిర్వాహకులు వెలకుర్తి లక్ష్మణ చారి బిక్షపతి పాలకుర్తి శ్రీనివాస్ ప్రభాకర్ వెంకటేశ్వర్లు ధనుష్ తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం ఆనకట్టల పునరుద్ధరణపై సర్కార్ దృష్టి - వచ్చే నెల నుంచి పనులు!

**కాళేశ్వరం:** కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణపై సర్కార్ దృష్టి పెట్టింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు అనుగుణంగానే మరమ్మతులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరమ్మతులకు డిజైన్లు అందించేందుకు బాంబే ఐఐటీ భాగస్వామ్యంతో ముందుకొచ్చిన ఆర్ఫీ ఇండియాను ఎంపిక చేసినట్లు నీటి పారుదల అధికారులు సీఎంకు చెప్పారు. వచ్చే నెల నుంచి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టుకు నీళ్లివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.ఆనకట్టలతో పాటు ప్రాజెక్టులపై సీఎం సమీక్ష : రాష్ట్రంలోని ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులు, ఇంజినీర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. శుక్రవారం ప్రారంభించనున్న చనకా-కొరాటా, సదర్మాట్ ఆనకట్టలతో పాటు చిన్న కాళేశ్వరం, దేవాదుల సహా గోదావరి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టు, ఇంకా చేయాల్సిన భూసేకరణ, అందుకోసం అవసరమయ్యే వ్యయం తదితర అంశాల గురించి ఆరా తీశారు.ఆనకట్టల మరమ్మతుల ప్రక్రియలపై సీఎం ఆరా : వీలైనంత త్వరగా భూసేకరణ సహా పనులు పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన నిధులను విడుదల చేస్తామని పేర్కొన్నారు. భూసేకరణ కోసం నిధుల ఇబ్బంది ఉండబోదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని ఆనకట్టల మరమ్మతుల ప్రక్రియ పురోగతిపైనా సీఎం ఆరా తీశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతుల కోసం డిజైన్ కన్సల్టెన్సీని ఖరారు చేసినట్లు అధికారులు వివరించారు. బాంబే ఐఐటీ భాగస్వామ్యంతో వచ్చిన ఆర్ఫీ ఇండియాను ఎంపిక చేసినట్లు చెప్పారు.నీటిపారుదల ప్రాజెక్టులరై సీఎం రేవంత్?రెడ్డి సమీక్ష - మరో నెలలో బ్యారేజీల మరమ్మతులు ప్రారంభమయ్యే అవకాశం పూర్తి స్పష్టత తర్వాతే ప్రక్రియ ప్రారంభం : ఇప్పటికే సీడబ్ల్యూపీఆర్?ఎస్? ఆధ్వర్యంలో మూడు ఆనకట్టల వద్ద పరీక్షలు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నారం, సుందిళ్లలో ఫిబ్రవరి నుంచి అన్ని పనులు సమాంతరంగా చేపట్టాలని భావిస్తున్నట్లు వివరించారు. మేడిగడ్డ విషయంలో పూర్తి అవగాహన, స్పష్టత వచ్చిన తర్వాతే మరమ్మతుల ప్రక్రియ ప్రారంభించాలని భావిస్తున్నారు. కన్సల్టెన్సీ ఇచ్చిన డిజైన్లను కేంద్ర జల సంఘం పరిశీలించి ఆమోదించిన తర్వాతే మరమ్మతుల విషయంలో ముందుకెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. పోలవరం-నల్లమలసాగర్‌కు సంబంధించి సుప్రీంకోర్టు విచారణలో వచ్చిన అంశాలు, తదుపరి కార్యాచరణ సహా ఇతర అంశాలపై ముఖ్యమంత్రి చర్చించినట్లు సమాచారం.కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రత్యేత దృష్టి : కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. సుమారు రూ.లక్ష కోట్లు వ్యయం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ముందుకెళ్లే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. కుంగిన మేడిగడ్డ సీపేజీ, ఇసుకమేట సమస్య ఎదుర్కొంటున్న ఇతర బ్యారేజీల విషయంపై దృష్టి సారించింది. ఎన్?డీఎస్?ఏ సిఫార్సుల అమలు, జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్?, విజిలెన్స్? నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటూనే, ఇతర పనులను చేయాలని నిర్ణయించింది. ఇందులో ప్రత్యేకించి ఎల్లంపల్లి నుంచి దిగువన అన్ని రకాల పనులను పూర్తి చేసి, ఆ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడానికి ఏం చర్యలు తీసుకోవాలన్న అంశంపై ప్రణాళికలు చేస్తుంది.

# మేడారంలో కొనసాగుతున్న ముందస్తు మొక్కులు



**తాడ్వాయి(ములుగు):** మేడారంలో వనదే వతలు సమ్మక్క-సారలమ్మలను భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు వనదేవతలను దర్శించుకున్నారు. తల్లుల గద్దెలకు పూజలు చేసి కోరికలు తీరాలని వేడుకున్నారు. ప్రకృతి దేవతలుగా కొలువైన అమ్మ వార్లను దర్శించుకుని పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, చీరె సారె, ఎత్తు బంగారం(బెల్లం), కొబ్బరికాయలు, యాట మొక్కులు సమర్పించుకున్నారు. 30వేల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవస్థానం అధికా రులు తెలిపారు. భక్తుల రాకతో గద్దెల పరిసరాలు, దేవస్థా నం ప్రాంగణం రద్దీగా మారాయి.ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలతో డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, సమ్మక్క- సారలమ్మల నామస్మరణల తో మేడారం పరిసరాలు, దేవస్థానం మార్మోగింది. వనదేవ తలను దర్శించుకున్న భక్తులు పరిసరాల్లో విడిది చేసి బంధుమిత్రులతో విందు భోజనాలు చేశారు.రోడ్లపై దుబ్బ తొలగింపు తాడ్వాయి: మహాజాతర సందర్భం గా జరుగుతున్న అభివృద్ధి పనులతో రోడ్డు మట్టి, దుబ్బతో నిండిపోయాయి. దీంతో పారిశు ధ్య కార్మికుల ద్వారా అధికారులు రోడ్లపై ఉన్న దుబ్బను తొలగించారు. అంతేకాకుండా రోడ్లు శుభ్రం చేసే ప్రత్యేక యంత్రాలతో రాత్రి సమయాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని డీపీవో వెంకయ్య తెలిపారు. అదనపు కార్మికులతో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తున్నా మని అన్నారు.దేవస్థానంలో పూజిత వృక్షాలుతాడ్వాయి: మేడారం దేవస్థానంలో వ నదేవతల దేవతా వృక్షాలు, పూజి త వృక్షాలను భక్తులకు తెలిసేలా అధికారులు నాటుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం సమ్మ క్క- సారలమ్మల గద్దెల దేవస్థా నం పరిసరాల్లో అధికారులు వృ క్షాలను నాటారు. దేవస్థానం ఆ ధునికీకరణ పనుల్లో భాగంగా చే పట్టిన అభివృద్ధి పనుల్లో ఈ వృక్షా లను అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు.మొబైల్ మరుగుదొడ్లు.తాడ్వాయి: మేడారానికి మందస్తుగా తరలివస్తున్న మహిళా భక్తుల కోసం అధికారులు మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాలైన ఆర్టీసీ బస్టాండ్, దేవస్థానం పరిసరాలు, జంపన్నవాగు, చిలకలగుట్ట, దేవస్థానం సమీపంలోని పార్కింగ్ వద్ద వీటిని అందుబాటులోకి తెచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సౌకర్యాల నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో ఈ మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.చిలకల గుట్టకు దారి.తాడ్వాయి: మహాజాతర సందర్భం గా సమ్మక్క గద్దెకు వచ్చే చిలకలగద్దె దారిని అధికారులు కార్మికులతో మంగళవారం శుభ్రం చేశారు. ఈ నెల 29న సమ్మక్క దేవత ప్రభుత్వ లాంఛనాలతో గద్దెకు చేరుకోవడం తెలిసిందే. అయితే రెండు సంవత్సరాలుగా గేటు మూసి ఉండటంతో గుట్టకు వెళ్లేదారిలో పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నాయి. మహాజాతర ఏర్పాట్లలో భాగంగా అధికారులు సిబ్బందితో శుభ్రం చేయిస్తున్నారు

# హోరాహోరీగా కోడి పందేలు భారీగా తరలివచ్చిన జనం

**అమరావతి, జనవరి 14:** రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాట చేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి.గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు.ఏలూరు జిల్లా కైకరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబల పట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు. కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.



# భోగి వేడుకల్లో హైలెట్‌గా నిలిచిన భారీ భోగి దండ

**కోనసీమ జిల్లా, జనవరి 14:** హిందువులు జరుపుకునే పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి. తెలుగువారు మూడు రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారు. ముఖ్యంగా మొదటి రోజు నిర్వహించే భోగి ప్రత్యేకమనే చెప్పుకోవాలి. తెల్లవారు జామునే అభ్యంగ స్నానమాచరించి.. ఆవు పేడతో చేసే పిడకలను భోగి మంటల్లో వేస్తారు. చిన్నా పెద్దా అంతా కలిసి భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆడిపాడుతూ ఉత్సాహంగా గడుపుతారు. ప్రతి ఇంటి ముంగిళ్లలో భోగి మంటలు దర్శనమిస్తాయి. ఇంట్లోని పాత, ఉపయోగంలో లేని వస్తువులను భోగి మంటల్లో వేస్తే శుభం కలుగుతుందని ప్రజలు విశ్వసిస్తారు. ఇదిలా ఉండగా.. భోగి పండుగను పురస్కరించుకుని అంబేద్కర్ కోనసీమలో రూపొందించిన భారీ భోగి దండ అందరినీ ఆకట్టుకుంటోంది. అమలాపురంలోని రంగాపురం గ్రామస్థులు ఈ భోగి మాలతో నేటి సంక్రాంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దాదాపు 20 వేల పిడకలతో 1000 అడుగుల భారీ భోగి దండను తయారు చేశారు గ్రామస్థులు. ఆ ఊళ్లోని విశ్వనాథ రాజు కుటుంబం.. స్థానికులతో కలిసి ఆవు పేడతో 20 రోజుల పాటు శ్రమించి ఈ హారాన్ని తయారు చేసింది. తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసేందుకు గత ఆరేళ్లుగా భారీ భోగి దండలను గ్రామస్థులు తయారు చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం 400 అడుగులతో మొదలైన భోగి దండ తయారీ నేడు 1000 అడుగులకు చేరిందని ఆ ఊరి ప్రజలు వివరించారు. సుమారు అర కిలోమీటర్ మేర ఉన్న ఈ భారీ భోగి మాలను గ్రామస్థులతో కలిసి విశ్వనాథరాజు కుటుంబ సభ్యులు భోగి మంటలో వేశారు. ఈ మాలను మంటలో వేసేందుకు తరలివచ్చిన వారితో ఈ ఊళ్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రస్తుతం ఈ భారీ భోగి దండ జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది.14 వేల పిడకలతో.మరోవైపు..నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి.తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజ కవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారుకాకినాడ జిల్లా పిఠాపురం జై గణేశ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో 14 వేల ఆవు పిడకలతో భోగిమంట వేశారు. ఆలయం నుంచి మేళ తాళాలు, తప్పెడు గూళ్ళు, గంగిరెద్దులు, హరిదాసుల సంకీర్తనలతో కోటగుమ్మం సెంటర్ వద్ద భోగి మంట వేశారు. ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ భోగి మంట వద్ద ప్రత్యేక పూజలు చేశారు.



# ఈ సంక్రాంతి సర్వైశ్వర్యం, సమృద్ధి ప్రసాదించాలి

**అమరావతి, జనవరి 14:** రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని సోషల్ మీడియా 'ఎక్స వేదికగా పవన్ ఆకాంక్షించారు. సంక్రాంతి అనగానే మన మదిలో మెదిలేది.. భోగి మంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్త దుస్తులు, పిండి వంటలు అని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో పల్లెలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు.శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు. 'మహా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ సంక్రాంతి తెలుగు వారందరికీ సర్వైశ్వర్యం, సమృద్ధి, శుభమంగళాలను ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుడిని వేడుకుంటున్నానని చెబుతూ.. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు' అని పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.భోగి భోగ, భాగ్యాలు అందించాలి: మంత్రి నిమ్మలరాష్ట్ర ప్రజలకు భోగి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి నిమ్మల రామానాయుడు . రాష్ట్ర ప్రజలందరికీ భోగి భోగ, భాగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. మన తెలుగు సంప్రదాయాలను యువత కొనసాగించాలని కోరారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో గ్రామీణ ప్రాంతాలు సంక్రాంతి శోభతో విరాజిల్లుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన నుంచి విముక్తి పొంది నేడు సుఖ సంతోషాలతో ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు(పాలనలో ఇరిగేషన్ రంగం గాడిలో పెట్టడంతో ప్రతి ఎకరానికి సాగు నీరందుతోందని తెలిపారు. ఇబ్బందులు లేని వ్యవసాయాన్ని అన్నదాతలు చేస్తున్నారని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.




# పండగ వేళ గుడ్ న్యూస్.. ఖాతాలు చెక్ చేసుకోండి

**అమరావతి, జనవరి14:** సంక్రాంతి పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం (బుధవారం) చెల్లించింది. దీంతో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల ఖాతాల్లో భారీగా నగదు జమవుతోంది. దాంతో ఆయా ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. అలాంటి వేళ ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు స్పందించారు. పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవులు, డీఏ ఎరియర్లను ప్రభుత్వం విడుదల చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈసారి సంక్రాంతి పండుగను తామందరం చాలా సంతోషంగా జరుపుకుంటామని చెప్పారు.గతంలో సీఎం చంద్రబాబును కలిసి సరెండర్ లీవులకు సంబంధించిన నగదు విడుదల చేయాలని కోరగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పోలీసులు అందరి తరఫున కృతజ్ఞతలతోపాటు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు. అలాగే ఈ నిధులు విడుదలకు సహకరించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోమ్ మంత్రి అనితతోపాటు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకి ఈ సందర్భంగా శ్రీనివాసరావు కృతజ్ఞతలు చెప్పారు.సంక్రాంతి పండగవేళ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులకు డీఏ, డీఆర్ ఎరియర్లు, సరెండర్ లీవులతోపాటు కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బిల్లులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దాంతో భోగి పండుగ రోజు ఈ నగదు బకాయిలు చెల్లించింది. నగదు ఖాతాల్లో జమ కావడంతో వారంతా ఆనందంలో ఉన్నారు.డీఏ, డీఆర్ఏ ఎరియర్స్ నిమిత్తం ఒక్కో ఉద్యోగి, పోలీసుల ఖాతాల్లో రూ.70 నుంచి రూ.80 వేల వరకు నగదు జమ అవుతుంది. పండగ పూట డీఏ, డీఆర్ఏ బకాయిలు జమ కావడంతో ఉద్యోగులతోపాటు రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలు ఆనందంలో మునిగిపోయాయి. సుమారు 5.70 లక్షల మంది ఖాతాల్లో ఈ నిధులను ఆర్థిక శాఖ జమ చేస్తోంది. ప్రభుత్వానికి, సీఎంకు ఉద్యోగ సంఘాలు సైతం కృతజ్ఞతలు తెలియజేశాయి.




# కూటమి పాలనలో పేదల చేతుల్లో డబ్బులు లేక సంక్రాంతి వెలవెల

**అమరావతి :** వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా సెల్వమణి ఏపీ ప్రజలకు భోగి , సంక్రాంతి ఊ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ' పాతదాన్ని దహనం చేసి కొత్తదాన్ని ఆహ్వానించే భోగి పండుగ, మన జీవితాల్లోని చెడును, బాధలను కూడా దహనం చేసి కొత్త వెలుగులు, కొత్త ఆశలు, కొత్త ప్రారంభాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.నగరి నియోజకవర్గంలోని తన నివాసంలో బుధవారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన హయంలో పేదలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అన్నింటిని నిలిపివేశారని ఆరోపించారు. పేదల చేతుల్లో డబ్బులు లేక ఏ పండుగను ఆనందంగా జరుపుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త సంవత్సరంలో మొదటి పండుగ సంక్రాంతికి రైతన్నలకు పంట చేతికొచ్చి చేతినిండా డబ్బులు ఉండే పండుగ అని అన్నారు. అందుకు భిన్నంగా రైతన్నలకు రబీకి ఆర్థిక సహాయం అందక పోవడం ప్రభుత్వం ఇస్తామన్న రూ. 40 వేలలో కేవలం రూ.10 వేలు మాత్రమే అందించడం , వర్షాలతో నష్టపోయిన రైతన్నలకు పరిహారం అందకపోవడంతో పండుగను సంతోషంగా జరుపుకోవడం లేదని ఆరోపించారు.వైఎస్సార్, వైఎస్ జగన్ హయాంలో రైతులు ఎంతో సంతోషంగాఉండేవారని పేర్కొన్నారు. వైద్యరంగాన్ని ప్రైవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ జీవోలను రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు భోగి మంటల్లో దగ్ధం చేశారని వెల్లడించారు. నగరి నియోజకవర్గంలో అత్యధికంగా చేనేత కార్మికులు ఉన్నారని, వీరికి ఉచితంగా కరెంట్ ఇవ్వాలని, పవర్‌లూమ్‌లకు కరెంట్ చార్జీలను తగ్గించాలని రోజా డిమాండ్ చేశారు.




# పవన్ కళ్యాణ్ వల్లే ఆ పేరు వచ్చింది.. అంబటి రాంబాబు డ్యాన్స్ చూశారా.!



**గుంటూరు జనవరి 14:** సంక్రాంతి అంటే.. గుంటూరులో మామూలుగా ఉండదు. ఎందుకంటే అక్కడుంది అంబటి రాంబాబు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో భోగి పండుగ వైభవంగా జరిగింది. తెల్లవారు జాము నుంచే కాముడి దహనం చేశారు. ఈ వేడుకలకు పట్టణంలోని పలుప్రాంతాల నుంచి జనం తరలివచ్చారు. ముఖ్యంగా రాంబాబు డ్యాన్స్ కోసం అంతా ఎదురుచూశారు. అక్కడకు వచ్చిన మాజీ ఎంపీ మోదుగులతో కలిసి అంబటి కాసేపు స్టెప్పులేశారు. అయితే తన డ్యాన్సు అప్పుడే కాదు.. ఇకముందు చూపిస్తా అని అప్పుడే చెప్పారు అంబటి. అన్నట్లుగానే ఫుల్లుగా ప్రిపేర్ అయ్యి వచ్చి.. ఓ మంచి కొరియోగ్రాఫ్ చేసి చూపించారు. లయబద్ధంగా స్టెప్పులు వేస్తూ అంబటి సంబరాలు చేసుకున్నారుసంక్రాంతి అంటే నేనే అంటున్నారు అంబటి రాంబాబు. ఈ సంప్రదాయం ఇప్పటిది కాదు.. చాలా రోజుల నుంచి కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక అంబటి రాంబాబు డ్యాన్సులు ఇంకా ఫేమస్ అయ్యాయి. అప్పటి నుంచి తన స్టెప్పులతో అందర్నీ ఆకట్టుకుంటూ వస్తున్నారు అంటి. ఈ మూడు బాక్సుల్లో చూడొచ్చు అంబటి స్టెప్పులు. అప్పుడు సత్తెనపల్లి నియోజకవర్గంలో ఉండేవారు.. ఇప్పుడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. భోగి మంటల్లో ఈ ప్రభుత్వం ఇచ్చిన జీవోలను దహనం చేశామన్నారు మాజీ మంత్రి అంబటి. ముఖ్యంగా ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి ఇచ్చిన జీవోలను కాల్చేశామన్నారు. అయితే తనకు సంబరాల రాంబాబు అనే పేరు రావడానికి కారణం పవన్ కల్యాణే అన్నారు.

# జగన్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని దేవుణ్ని కోరుకున్నా



**అమరావతి, జనవరి 14:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై మంత్రి సవిత వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జగన్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని దేవుణ్ని కోరుతున్నానని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్టాలు ఎక్కుతున్న వేగాన్ని తట్టుకోలేక జగన్ విష ప్రచారానికి దిగజారుతున్నారని విమర్శించారు.మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను జగన్ అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయని, కేవలం భారతదేశం మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా పెట్టుబడులు రాష్ట్రంలోకి వచ్చి చేరుతున్నాయని చెప్పారు.అక్రమ కేసుల్లో చిక్కుకున్న చంద్రబాబు "కడిగిన ముత్యంలా" బయటకు రావడం రాష్ట్ర ప్రజలకు సంతోషాన్ని ఇచ్చిందని ఆమె అభిప్రాయపడ్డారు. అప్పటి చంద్రబాబు అరెస్ట్‌ను ప్రపంచం ఖండించిందని, ఆయనపై ప్రజలకు నమ్మకం పుష్కలంగా ఉందని తెలిపారు.సవిత మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సమయంలో చంద్రబాబుకు అనుకూలంగా వచ్చిన తీర్పు ప్రతి ఒక్కరికి ఆనందాన్ని నింపిందని అన్నారు. అయితే, జగన్‌కు సవాల్ విసురుతూ, దమ్ముంటే కనీసం ఒక కేసులో అయినా నిర్దోషిగా బయటపడాలని ఆమె ప్రశ్నించారు. చివరగా, పండుగ సమయంలో జగన్ పేరు కూడా ప్రస్తావించడం మంచిది కాదని వ్యాఖ్యానిస్తూ తన మాటలను ముగించారు.

# తేజ్ మకరసంక్రాతి విందుకు లాలూ మళ్లీ దగ్గరవుతున్న సంకేతాలు



**పాట్నా:** ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో తలెత్తిన విభేదాలు క్రమంగా చక్కబడుతున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. బిహార్ ఎన్నికలకు ముందు పార్టీ నుంచి, ఫ్యామిలీ నుంచి లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యాడు. ఈ క్రమంలో మకర సంక్రాంతి సందర్భంగా తేజ్ ప్రతాప్ బుధవారంనాడు ఏర్పాటు చేసిన 'దహీ-చురా' విందులో లాలూ పాల్గొన్నారు. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ సైతం ఈ విందుకు హాజరయ్యారు.దీనికి ఒకరోజు ముందు మంగళవారంనాడు పాట్నాలోని తన తల్లి రబ్రీదేవి నివాసానికి తేజ్ ప్రతాప్ వెళ్లారు. లాలూ, రబ్రీ, తమ్ముడు తేజస్వి యాదవ్‌తో ఆయన భేటీ అయ్యారు. 'దహీ-చురా' విందుకు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు. వయోభారం, ఆరోగ్య సమస్యలతో కొద్దికాలంగా ఇంటిపట్టునే లాలూ ఉంటున్నారు. అయితే తేజ్ ఆహ్వానం మేరకు బుధవారం ఆయన నివాసానికి వెళ్లి విందులో పాల్గొన్నారు. దీనిపై మీడియా ప్రశ్నలకు లాలూ స్పందించలేదు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర ఓటమి నేపథ్యంలో తేజ్‌తో తిరిగి కుటుంబ సంబంధాలు నెరపాలని లాలూ ఆలోచన కావచ్చనే ప్రచారం జరుగుతోంది.తేజ్ ప్రతాప్‌పై గత ఏడాది మేలో ఆర్జేడీ బహిష్కరణ వేటు వేసింది. 12 ఏళ్లుగా తాను ఓ అమ్మాయితో రిలేషన్‌లో ఉన్నట్టు ఫే?స్‌బుక్ పోస్టులో తేజ్ ప్రకటించడంతో లాలూ కుటుంబంలో చిచ్చు రేగింది. తేజ్‌ను ఆర్జేడీ నుంచి, కుటుంబం నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్టు లాలూ ప్రకటించారు. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో తేజ్ సొంతంగా జేజేడీ పార్టీని ఏర్పాటు చేసి పలువురు అభ్యర్థులను బరిలోకి దిగారు. అయితే ఆ పార్టీ అభ్యర్థులంతా ఓటమి పాలయ్యారు.డిప్యూటీ సీఎం విందుకు తేజ్‌కాగా, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా మంగళవారంనాడు ఇచ్చిన మకర సంక్రాంతి విందుకు తేజ్ హాజరుకావడం కూడా పలు ఊహాగానాలకు తావిచ్చింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేలో తేజ్ చేరవచ్చనే ప్రచారం జరిగింది. ఇటు జేడీయూ సీనియర్ నేత రత్నేశ్ సదా సైతం మకర సంక్రాంతి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆయన మంత్రివర్గ సహచరులు పలువురు ఈ విందులో పాల్గొన్నారు.

# సరికొత్త రికార్డ్ సృష్టించిన హర్మన్‌ప్రీత్



మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త రికార్డ్ సృష్టించింది. తాజాగా గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 193 పరుగుల భారీ ఛేదనలో అదిరే ఇన్నింగ్స్‌తో హర్మన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకుంది. 43 బంతుల్లోనే 71 పరుగులు చేసి జట్టును గెలిపించింది. ఈ క్రమంలోనే డబ్ల్యూపీఎల్‌లో హర్మన్ అరుదైన రికార్డు తన పేరిట లిఖించుకుంది. ఆ రికార్డు ఏంటంటే హర్మన్‌ప్రీత్ ఈ ఎడిషన్‌లో సూపర్ ఫామ్‌లో దూసుకుపోతోంది. దీంతో మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఇప్పటికే అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్‌గా నిలిచిన హర్మన్, తాజాగా మరో ఘనత సాధించింది. గుజరాత్‌తో మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్‌తో ఆమె డబ్ల్యూపీఎల్‌లో 1000 పరుగులు మైలురాయి అందుకుంది. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ మైలురాయి అందుకుంది. దీంతో ఈ టోర్నీ హిస్టరీలో ఈ ఘనత సాధించిన భారత తొలి క్రికెటర్‌గా హర్మన్ రికార్డులకెక్కింది. ఇక తాజా మ్యాచ్‌లో హర్మన్ 71 పరుగులతో రాణించింది. ఈ క్రమంలోనే ఆమె మెగ్ లానింగ్, ఎల్లిస్ పెర్రీలను అధిగమించింది. ఓవరాల్‌గా డబ్ల్యూపీఎల్‌లో అత్యధిక పరుగులు బాదిన రెండో క్రికెటర్‌గా హర్మన్ కొనసాగుతోంది. ఆమె ఇప్పటిదాకా 30 మ్యాచ్‌ల్లో 46.18 సగటుతో 1016 పరుగులు చేసింది. ఇందులో 10 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్‌గా ఉంది. ముంబయి జట్టుకే చెందిన నాట్ సీవర్‌బ్రంట్ 1101 పరుగులతో ఈ లిస్ట్‌లో టాప్‌లో ఉంది. కాగా, ఈ సీజన్‌లో అత్యధిక పరుగుల నమోదు చేసిన బ్యాటర్‌గానూ హర్మన్ టాప్‌లో కొనసాగుతోంది. ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌ల్లో ఆమె 165.00 యావరేజ్‌తో 165 పరుగులు చేసింది. ఆర్సీబీతో ఆడిన తొలి మ్యాచ్‌లో 20 పరుగులకే వెనుదిరిగిన ఆమె, తర్వాత వరుసగా 74 పరుగులు (ఢిల్లీ క్యాపిటల్స్), 71 పరుగులు (గుజరాత్) రెండు భారీ హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. ఈ లిస్ట్‌లో తర్వాత స్థానాల్లో సోఫీ డివైన్ (141), అష్లీ గార్డ్‌నర్ (134) ఉన్నారు. ఇప్పటిదాకా ప్రస్తుత ఎడిషన్‌లో ఆరు మ్యాచ్‌లు ముగిశాయి. ఇక మ్యాచ్‌విషయానికొస్తే, గుజరాత్‌పై ముంబయి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 193 భారీ ఛేదనలో హర్మన్‌తోపాటు అమన్‌జోత్ కౌర్ (40 పరుగులు, 26 బంతుల్లో), నికోల కెరీ (38 పరుగులు, 23 బంతుల్లో) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 192-5 భారీ స్కోర్ చేసింది.

# టాప్‌లోకి దూసుకెళ్లిన విరాట్ కోహ్లి

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలోకి దూసుకొచ్చాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. ప్రస్తుతం విరాట్ 785 రేటింగ్స్‌తో నెం.1 ర్యాంక్‌లో ఉన్నాడు. గత నాలుగేళ్లలో వన్డే ర్యాంకింగ్స్‌లో నెం.1 పొజిషన్‌కు చేరుకోవడం విరాట్‌కు ఇదే తొలిసారి. అతడు చివరిసారిగా 2021 జులైలో వన్డేల్లో నెం1 ర్యాంక్ సాధించాడు. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ 784 రేటింగ్స్‌తో రెండు స్థానంలో ఉన్నాడు. టాప్‌లో విరాట్‌కు, డారిల్ మిచెల్‌కు ఒకే రేటింగ్ పాయింట్ తేడా ఉండడం గమనార్హం. ఇక స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ టాప్ నుంచి మూడో ప్లేస్‌కు పడిపోయాడు. గత కొన్నిరోజులుగా వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ టాప్‌లో ఉన్నాడు. అయితే రీసెంట్‌గా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో రోహిత్ స్వల్ప స్కోర్‌కే ఔటయ్యాడు. అదే సమయంలో విరాట్ గత ఐదు వన్డే మ్యాచ్‌ల్లో 50ం స్కోర్లు సాధించాడు. దీంతో కోహ్లీ ఒక స్థానం మెరుగుపర్చుకోగా, రోహిత్ రెండు స్థానాలు దిగజారాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ 775 రేటింగ్స్‌తో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. దీజజ×ూగతేడాది సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో విరాట్ అత్యుత్తం ప్రదర్శన చేశాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో విరాట్ రెండు సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ సహా 303 పరుగులు చేసి ఔరా అనిపించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. అంతకుముందు ఆస్ట్రేలియా సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. ఇక ప్రస్తుతం కివీస్‌తో జరుగుతున్న సిరీస్‌లోనూ తొలి మ్యాచ్‌లో విరాట్ 93 పరుగులతో రాణించాడు. తృటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. అలా విరాట్ ఆడిన ఆఖరి 5 వన్డేల్లో అన్నింట్లోనూ 50ం స్కోర్లు చేశాడు. బౌలింగ్ విభాగానికి వస్తే, టాప్ 5 స్థానాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టాప్‌లోనే ఉన్నాడు. అతడు 710



రేటింగ్స్‌తో అగ్రస్థానంలో ఉండగా, ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ (670 రేటింగ్స్) రెండో ప్లేస్‌లో ఉన్నాడు. ఈ లిస్ట్ లో టీమ్‌ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడో స్థానంలో ఉన్నాడు. కాగా, రాజ్‌కోట్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో విరాట్ నిరాశ పర్చాడు. ఈ మ్యాచ్‌లో 29 బంతులు ఆడిన అతడు 23 పరుగులు చేసి ఔటయ్యాడు. ఇందులో 2 ఫోర్లు ఉన్నాయి. మరో స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా స్వల్ప స్కోర్‌కే

# శతక్కొట్టిన కేఎల్ రాహుల్..

రోకో జోడీ ఫెయిల్ అయినచోట కేఎల్ రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. సెంచరీతో భారత జట్టును ఆదుకున్నాడు. మరో ఎండ్ లో వికెట్లు పడుతున్నా చివరి వరకూ నిలబడి అజేయ శతకంతో భారత ఇన్నింగ్స్ నడిపించాడు. కేఎల్ రాహుల్ 92 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 112 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ రాహుల్ సెంచరీతో 284 పరుగులు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 284 పరుగులు చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో త్వరగా ఔటయ్యారు. కానీ మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ సెంచరీ సాధించి ఇండియాను కష్టాల నుండి గట్టెక్కించాడు. రాహుల్ కెరీర్ లో ఇది 8వ వన్డే సెంచరీ. రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో న్యూజిలాండ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లో అర్థ సెంచరీ సాధించాడు. భారత జట్టుకు మొదట బ్యాటింగ్ చేయగా.. తొలి వికెట్ కు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ 70 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు మంచి ఆరంభాన్ని అందించారు. హాఫ్ సెంచరీ చేసిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (53 బందుల్లో



56 పరుగులు, 9 ఫోర్లు, 1 సిక్స్) ఔటయ్యాడు. ఆ వెంటనే అయ్యర్ (8), కోహ్లీ (23) త్వరగా ఔట్ కావడంతో కేఎల్ రాహుల్ పై బ్యాటింగ్ బారం పడింది. అయినా ఏమత్రం తడబాటుకు లోను కాకుండా రవీంద్ర జడేజా తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. 5వ వికెట్ కు జడేజా (27)తో కలిసి రాహుల్ 73 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. బ్రేస్‌వెల్ బౌలింగ్ లో జడేజా అతడికే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. సిరీస్ లో రెండోసారి జడేజా డిఫెన్సివ్ షాట్ ఆడుతూ వికెట్ సమర్పించుకున్నాడు. ఆ తరువాత తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి (20)తో కలిసి రాహుల్ భారత స్కోరు బోర్డును నడిపించాడు. ఫోక్స్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించిన నితీష్ ఆడిన బంతిని గ్లెన్ ఫిలిప్స్ అందుకున్నాడు. ఆరంభంలో ఆచితచి ఆడిన కేఎల్ రాహుల్ తన బ్యాటింగ్ అవసరాన్ని గుర్తించి గేర్ మార్చాడు. వీలుచిక్కినప్పుడు బౌండరీలు కొడుతూ.. సాధ్యమైన్ని సింగిల్స్ తీస్తూ స్ట్రైక్ రొటేట్ చేశాడు. భారత్ 250 స్కోరు చేస్తుందా అని అనుమానం ఉన్న వేళ రాహుల్ రాణించడంతో 284 పరుగుల మార్క్ చేరుకుంది. నితీష్ ఔట్ తరువాత సిరాజ్ సహకారంతో రాహుల్ సెంచరీ సాధించాడు. ఫోర్ కొట్టి సెంచరీ పూర్తి చేసుకున్న తరువాత రాహుల్ విజిల్ వేస్తూ సెలబ్రేట్ చేసుకోవడం అందర్నీ ఆకట్టుకుంది.



# ప్రపంచకప్ స్క్వాడ్‌లో రోహిత్, కోహ్లీలకు చోటు

భారత క్రికెట్ అభిమానులకు ఒక తీపి కబురు. టీమ్ ఇండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల భవిష్యత్తుపై గత కొంతకాలంగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. 2027లో దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచ కప్‌లో ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు పాల్గొంటారా లేదా అన్న సందేహాలపై టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్‌కోట్‌లో న్యూజిలాండ్‌తో జరగనున్న రెండో వన్డేకు ముందు ఆయన మీడియాలో మాట్లాడుతూ, రోహిత్-కోహ్లీలు 2027 వరల్డ్ కప్ రోడ్‌మ్యాప్‌లో అంతర్భాగమని స్పష్టం చేశారు. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు కేవలం ఆటగాళ్లు మాత్రమే కాదు, వారు టీమ్ మేనేజ్‌మెంట్ వ్యూహాల్లో కీలక భాగస్వాములు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో వారు నిరంతరం వన్డే ఫార్మాట్ గురించి, ముఖ్యంగా దక్షిణాఫ్రికాలో జరిగే 2027 వరల్డ్ కప్ ప్రణాళికల గురించి చర్చిస్తున్నారు" అని కోటక్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. గంభీర్ ఈ ఇద్దరు దిగ్గజాల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఉందన్న వార్తల్లో నిజం లేదని, వారు అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్ అని, జట్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలో వారికి బాగా తెలుసని ఆయన పేర్కొన్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాల్లో జరగనుంది. దక్షిణాఫ్రికాలోని బౌన్సీ పిచ్‌లపై యువ ఆటగాళ్లు తడబడే అవకాశం ఉంటుంది. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కోహ్లీ, రోహిత్ వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉంటేనే భారత్ విజయావకాశాలు మెరుగుపడతాయని మాజీ క్రికెటర్లు సైతం అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వారు ఆడుతున్న తీరు, చూపిస్తున్న ఫిట్‌నెస్ ప్రకారం 2027 వరకు వారు ఆడటం ఏమాత్రం కష్టం కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. గత ఐదు వన్డేల్లో వరుసగా 50 కంటే ఎక్కువ పరుగులు చేసి ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్ సొంతం చేసుకున్నాడు. అటు రోహిత్ శర్మ కూడా వన్డేల్లో తన దూకుడును కొనసాగిస్తున్నాడు. టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, వారిద్దరి పూర్తి ఫోకస్ ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌పైనే ఉంది. ఇది జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్ అని కోచ్ అభిప్రాయపడ్డారు.

# ఐపీఎల్‌లోనూ ఆయుష్ బదోని మెరుగ్గా రాణించాడు

### - టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్

న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో గాయపడిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ స్థానంలో సెలెక్టర్లు ఆయుష్ బదోనిని ఎంపిక చేశారు. అయితే ఈ ఎంపికపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఏ రకంగా సుందర్ స్థానంలో బదోనిని ఎంపిక చేశారని నెటిజన్లు ప్రశ్నించారు. స్పిన్ ఆల్‌రౌండర్ స్థానంలో పార్ట్‌టైమ్ బౌలర్‌ను ఎలా తీసుకుంటారని నిలదీసారు. గంభీర్‌కు ఫేవరేట్ ప్లేయర్ కావడంతోనే బదోనికి అవకాశం దక్కిందని కూడా మండిపడ్డారు. అయితే ఈ విమర్శలకు టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ సమాధానమిచ్చాడు. న్యూజిలాండ్‌తో రెండో వన్డే నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన సితాన్షు కోటక్.. భారత్-ఏ తరఫున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే బదోనిని తీసుకున్నామని స్పష్టం చేశాడు. ఐపీఎల్‌లోనూ అతను మెరుగ్గా రాణించాడని గుర్తు చేశాడు.'ఆయుష్ బదోని మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. అతను భారత్-ఏ తరఫున అద్భుతంగా ఆడాడు. వాషింగ్టన్ సుందర్ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. కేవలం ఐదుగురు బౌలర్లతోనే ఆడలేం. గత మ్యాచ్‌లో భారత్ ఐదుగురు బౌలర్లతోనే బరిలోకి దిగి ఉంటే.. సుందర్ గాయం తర్వాత బౌలింగ్ చేసేవారు ఎవరు అందుకే ప్రతి జట్టు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్‌తో బరిలోకి దిగుతున్నాయి. ఆయుష్ బదోని భారత్-ఏ తరఫున రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. అతను బౌలింగ్ కూడా చేయగలడు. ఐపీఎల్‌తో పాటు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శనలు చేశాడు.'అని సితాన్షు కోటక్ వివరణ ఇచ్చాడు27 లిస్ట్-ఏ మ్యాచ్‌ల్లో ఆయుష్ బదోని 36.47 సగటుతో 693 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీతో పాటు ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 29.72 సగటుతో 18 వికెట్లు తీసుకున్నాడు. ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహించే బదోని 46 ఇన్నింగ్స్‌ల్లో 963 పరుగులు చేశాడు. ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. న్యూజిలాండ్‌తో రెండో వన్డేలో బదోనికి అవకాశం దక్కలేదు. వాషింగ్టన్ సుందర్ స్థానంలో భారత్ పేస్ ఆల్‌రౌండర్ అయిన నితీష్ కుమార్ రెడ్డితో బరిలోకి దిగింది. దాంతో బదోనికి నిరాశే ఎదురైంది.



## పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌తో పవన్ భేటీ

### తదుపరి ప్రాజెక్ట్ కోసమే అన్న ఊహాగానాలు





సంక్రాంతి పండుగ వేళ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. భోగి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సరికొత్త ఆరంభాలకు నాంది పలుకుతూ పవన్ కళ్యాణ్ తన భవిష్యత్తు చిత్రాలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి. విశ్వప్రసాద్‌తో పవన్ కళ్యాణ్ ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో వీరి మధ్య జరిగిన ప్రాథమిక చర్చలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాబోయే భారీ ప్రాజెక్టుల గురించి ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' భాగస్వామ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించబోయే చిత్రాలకు సంబంధించి ఈ చర్చలు జరిగినట్లు సమాచారం. రాజకీయ బాధ్యతలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన కోసం ఎదురుచూస్తున్న నిర్మాతలు, అభిమానుల కోసం తన సినీ కమిట్‌మెంట్లను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. ఈ భేటీతో పవన్ కళ్యాణ్ నెక్స్ట్ లైన్-అప్‌పై స్పష్టత రావడంతో మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

## అసలైన పండగలా మా సినిమా

### అనగనగా ఒకరాజుపై నవీన్ పోలిశెట్టి



'సంక్రాంతి' పండుగలోని ఎనర్జీ అంతా 'అనగనగా ఒక రాజు' సినిమాలో ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించే సినిమా ఇది. ఫ్యామిలీ అంతా హాయిగా కలిసి చూసే పర్‌ఫెక్ట్ పండుగ సినిమా అనమాట. బుకింగ్స్ చాలా బావున్నాయి. మిమ్మల్ని తప్పకుండా అలరించే సినిమా అవుతుంది.' అని హీరో నవీన్ పొలిశెట్టి చెప్పారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథానాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 14న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల అయ్యింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడారు. తామంతా ఇష్టంతో కష్టపడి చేసిన సినిమా ఇదని, సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉంటారనీ, మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నామని కథానాయిక మీనాక్షి చౌదరి అన్నారు. బాధలన్నింటినీ మరపించి, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే పర్‌ఫెక్ట్ సంక్రాంతి చిత్రమిదని డైరెక్టర్ మారి నమ్మకంగా చెప్పారు. 'ఇదో గోదావరి నేపథ్యంతో కూడిన అందమైన కథ. నవీన్ శైలిలో సరదాగా ఉంటుంది. సినిమా ఎంత నవ్విస్తుందో, చివర్లో అంత ఎమోషన్‌కి గురిచేస్తుంది. ఈ గ్రామీణ చిత్రంలో చిన్న పొలిటికల్ సెటైర్ కూడా ఉంటుంది. అన్ని అంశాలతో కూడిన అసలైన పండుగ సినిమా ఇది.' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. ఇంకా బాలనటుడు రేవంత్ కూడా మాట్లాడారు.

----------------




## అల్లు అర్జున్ - లోకేశ్ కాంబో ఖరారు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ సంచలన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో ఓ భారీ చిత్రం అధికారికంగా ఖరారైంది. ఎప్పటినుంచో ఊహాగానాల రూపంలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నట్లు బుధవారం భోగి పండుగ సందర్భంగా ప్రకటించారు. చూాూ23 అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ స్పెషల్ వీడియో ద్వారా ఈ ప్రకటన విడుదల చేయడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు యువ సంగీత సంచలనం అనిరుధ్ రవిచంద్రన్ స్వరాలు సమకూర్చనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో యాక్షన్ డ్రామాగా ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. 2026 ద్వితీయార్ధంలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. కథ ఇప్పటికే ఖరారైందని, స్క్రిప్ట్ పనులు మొదలయ్యాయని తెలుస్తోంది. ఇప్పటికే అల్లు అర్జున్, తమిళ దర్శకుడు అట్లీతో ఓ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. చూాూ22ఇూా6 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో దీపికా పదుకొణె, జాన్వీ కపూర్ కథనాయికలు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయ్యాక బన్నీ కొంత విరామం తీసుకుని లోకేశ్ కనగరాజ్ సినిమా సెట్స్‌లో అడుగుపెడతారు. గతంలో లోకేశ్ కనగరాజ్ హైదరాబాద్ వచ్చి అల్లు అర్జున్‌కు కథ వినిపించడంతో ఈ కాంబినేషన్‌పై అంచనాలు మొదలయ్యాయి. అయితే లోకేశ్ తన సినిమాటిక్ యూనివర్స్ (రాజఖ)లో భాగంగా 'ఖైదీ 2' చేస్తారని ప్రచారం జరిగింది. తాజా ప్రకటనతో ఆ ప్రాజెక్ట్ ప్రస్తుతానికి పక్కకు వెళ్లినట్లేనని భావిస్తున్నారు. పుష్ప సిరీస్‌ను నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని కూడా భారీ స్థాయిలో నిర్మించేందుకు సిద్ధమవుతోంది.

## ఇకపై అలాంటి కారెక్టర్‌లు చేయను

### : నటి మీనాక్షి చౌదరి



ఇకపై భార్య, తల్లి వంటి పాత్రలు చేయనని నటి మీనాక్షి చౌదరి స్పష్టం చేశారు. కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి పాత్రలు చేస్తే వాటికే పరిమితమయ్యే ప్రమాదం ఉందని స్నేహితులు హెచ్చరించారని ఆమె వెల్లడించారు. ఈ అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. "ఇచట వాహనములు నిలుపరాదు" మూవీతో ఇండస్ట్రీకి పరిచయమైన మీనాక్షి చౌదరి అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్న 'అనగనగా ఒక రాజు' మూవీలో ఆమె కీలక పాత్రలో కనిపిస్తోంది. మారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది. మిక్కీ జే మేయర్ సంగీతం అందించిన ఈ మూవీ ఈ రోజు థియేటర్లలో విడుదలైంది.

ఈ సందర్భంగా ఓ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి మాట్లాడుతూ 'లక్కీ భాస్కర్ణ చిత్రంలో దుల్కర్ సల్మాన్‌కు భార్యగా నటించినందుకు మంచి ప్రశంసలు దక్కాయన్నారు. అయితే కెరీర్ ప్రారంభంలోనే భార్య, తల్లి పాత్రలు చేయడం భవిష్యత్తులో ఇమేజ్‌ను పరిమితం చేస్తుందని కొందరు స్నేహితులు హెచ్చరించారని, అలాంటి పాత్రలు చేస్తే అమ్మ, అక్క క్యారెక్టర్లకే అవకాశాలు వస్తాయని వారు చెప్పారని తెలిపింది. అయితే, లక్కీ భాస్కర్ మూవీ కథ నచ్చడంతో తల్లి పాత్రకు ఒప్పుకున్నానని మీనాక్షి తెలిపారు. అయితే, ఇకపై అలాంటి పాత్రలు వస్తే చేయలేనని చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు.

## తన కొడుకుపై తన ఒత్తిడి ఉండదన్న మాస్ మహరాజా



మాస్ మహరాజా రవితేజ తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో రవితేజ హుషారైన నటన ప్రేక్షకులను అలరిస్తోంది. కథనాయికలు డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ తమ పాత్రలకు న్యాయం చేకూర్చారు. ఓవరాల్ గా ఈ చిత్రం ప్రేక్షకులను అకట్టుకుంటోంది. మరోవైపు, ఓ ఇంటర్వ్యూలో రవితేజ తన కుమారుడు మహాధన్ కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ తన కొడుకుపై ఒత్తిడి తీసుకురాలేదని ఆయన చెప్పారు. "ఇది చేయి, అది చేయి" అని తాను ఎప్పుడూ చెప్పలేదని... వాడి భవిష్యత్తు పూర్తిగా వాడి ఇష్టమని తెలిపారు. పిల్లలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని, వారు తీసుకునే నిర్ణయాలను గౌరవించాలని అన్నారు. ప్రస్తుతం తన కొడుకు, దర్శకుడు త్రివిక్రమ్ కొడుకు ఇద్దరూ టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా వద్ద దర్శకత్వ శాఖలో పనిచేస్తున్నారని వెల్లడించారు. వాళ్ల కెరీర్ ను వాళ్లే నిర్మించుకుంటారని చెప్పారు.

## నేనెందుకు క్షమాపణలు చెప్పాలి: మైలకా అరోరా



ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు నటి మలైకా అరోరా. ఆమె చేసిన కొన్ని పాటలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి. గతేడాది కూడా రెండు పాటల్లో మలైకా మెరిశారు. కొందరు ఆమెను ఈ విషయంలో ట్రోల్ చేయగా.. తాజాగా ఆమె స్పందించారు. ఆ పాటల వల్ల తనకు శక్తి వస్తుందని తెలిపారు. తాను చేసిన ఐటమ్ సాంగ్స్ విషయంలో ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించాలి. ఆ విషయంలో క్షమాపణలు ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏళ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. ఇలాంటి పాటలతో అలరించడం నాకు చాలా శక్తినిస్తుంది. నన్ను చూసి మరికొందరు మహిళలు ఇలా హుషారుగా ఉంటే నాకు దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు' అని మలైకా అన్నారు. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వరకూ ఎన్నో పాటల్లో మలైకా తన కిర్రాక్ డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. గతేడాది కూడా హనీ సింగ్‌తో కలిసి 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి పాయిజన్ బేబీతో ఆకట్టుకున్నారు.